జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం




హైదరబాద్ , విజయవాడ | సంపుటి : 01 సంచిక : 88 | ఆదివారం , మే 03 , 2026 , | పేజీలు -8 | వెల : 2 /-

# ఈ నెల 4న తెలంగాణ కేబినెట్ భేటీ

## - పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ కానున్న రాష్ట్ర మంత్రివర్గం
- రేపు మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సమావేశం
- పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం



**హైదరాబాద్ :**రాష్ట్ర మంత్రివర్గం ఎల్లుండి సమావేశం కానుంది. సచివాలయంలో ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీపై కేబినెట్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు.కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ : తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు నాలుగు మార్గాలు ప్రతిపాదనలో ఉన్నాయి. వీటిపై కేబినెట్? చర్చించి, నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఉద్యోగులు, ఫించనర్ల సమస్యలు, డిమాండ్లపై మంత్రి మండలి చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బిల్లులు 100 రోజుల్లో క్లియర్ చేయాలని భావిస్తున్న ప్రభుత్వం, అందుకు సంబంధించిన కార్యాచరణపై కేబినెట్? భేటీలో నిర్ణయం తీసుకోనుంది. పెండింగ్ డీఏలు, ప్రభుత్వం నగదు రహిత చికిత్సలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కొత్త ఆసరా ఫించన్లు, తెలంగాణ ఉద్యమకారుల కోసం కార్యక్రమాలు, ఇందిరమ్మ బీమా పథకం తదితర అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.ఇటీవల భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే : ఇటీవల జరిగిన సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు నామినేట్ పద్ధతిన పాలక వర్గాలను నియమించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గచ్చిబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అదే విధంగా ఉద్యోగులకు సంబంధించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్? సహా పలు కీలక అంశాలపై జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## కిందస్థాయి సిబ్బందితో

# ఫ్రెండ్లీగా ఉండండి



**హైదరాబాద్, మే 2:** ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు.(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని సూచించారు.సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు.ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ప్లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు.

## 200 ప్లస్ సీట్లతో మనమే

# గెలుస్తాం



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఈనెల 4న కౌంటింగ్ జరుగనుండటంతో కౌంటింగ్ ఏజెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారంనాడు ఆమె మాట్లాడారు. '200కు పైగా సీట్లతో మనం గెలవబోతున్నాం' అని ఈ సందర్భంగా మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు.ఎగ్జిట్ పోల్స్ కేవలం స్టాక్ మార్గెట్‌ను మభ్యపెట్టేందుకే తప్ప మరొకటి కాదని, 2021, 2024లోనూ వాళ్లు ఇదే , ఇప్పుడు కూడా జరిగిందదేనని మ మతా బెనర్జీ వివరించారు. సీఏపీఎఫ్ దౌర నాలకు గురైన టీఎంసీ కార్యకర్తలకు రాబో యే రోజుల్లో తాము రివార్డులిస్తామని చెప్పారు.

## హైడ్రా పేదల మీదకు వెళ్తుంది

# పెద్దోళ్లను వదిలేస్తుందనడం అవాస్తవం

- సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ చెరువు ఉందని స్పష్టమైందని వెల్లడి
- హైకోర్టు డివిజన్ ఉత్తర్వులను పాటిస్తున్నామన్న హైడ్రా కమిషనర్
- బతుకమ్మ కుంట వివాదంపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్:** బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు.బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/-1తో బతుకమ్మ కుంట ఉందన్నారు.సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముష్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు.ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

## తెలంగాణ రక్షణ సేనతో కొత్త ప్రయాణం..

# ఉచిత విద్య, వైద్యమే మా లక్ష్యం




**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త పరిణామం చోటుచేసుకుంది. 'తెలంగాణ రక్షణ సేన' పేరుతో ప్రజల ముందుకు వస్తున్నట్లు కవిత ప్రకటించారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, అధికార మరియు ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి సంస్థ ఇకపై ఎన్జీవోగా మారుతుందని, ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా నిలబ డతామని ఆమె వెల్లడించారు. ఎంతో అధ్య యనం చేసిన తర్వాతే 'పాంచజన్యం' పేరుతో తమ ప్రణాళికను ప్రకటించామని ఆమె ఈ సందర్భంగా వివరించారు.పేదలకు ఉచిత వైద్యం.. యువతకు భారీ రుణాలుతెలంగాణ ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య మరియు వైద్యం అందడమే తమ ప్రధాన లక్ష్యమని కవిత ప్రకటించారు. ఎంత ఖరీదైన వైద్యం అయినా సరే, పేదలకు ఉచితంగా అందించేలా తమ సేన కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసమే ఎదురుచూడకుండా, యువత మరియు మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.వ్యాపార ప్రోత్సాహం: కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఉద్యోగాల భర్తీ: ప్రభుత్వం భర్తీ చేయకుండా వదిలేసిన బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను తాము అధికారంలోకి వస్తే భర్తీ చేస్తామని, రాష్ట్రంలో దాదాపు 4 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ధ్వజమెత్తుతూ.ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరియు కేంద్ర ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఉభయ సర్కార్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయ ని, ఫలితంగా రైతులు ధాన్యం కుప్పలపైనే ప్రాణాలు విడుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలపై అరాచకాలు పెరిగాయని, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే 'ఫ్యూచర్ సిటీ' ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.

## రుణమాఫీ చారాణ చేసి..

# బారాణ ఎగ్గొట్టింది



**సిద్దిపేట, మే2 :** రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. (శనివారం) కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా బీరప్ప దేవాలయాన్ని అనాడు కేసీఆర్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్‌లో మూగజీవాలకు నీరు, గ్రాసం దొరక్క జీవాలను మేపడానికి ఎక్కడికో వెళ్తుండేవారని.. కానీ కొండపోచమ్మ , మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో నీరు, గ్రాసం కోసం వేరేవాళ్లు ఇప్పుడు మన దగ్గరకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవాలకు నట్టల మందు కూడా ఇవ్వడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చేతకావట్లేదని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలకు రెక్కలు రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములను కోనేవారు, చూసేవారు లేరని హరీశ్‌రావు విమర్శించారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే నెయ్యి కల్తీ

# వెల్లడించిన ఏకసభ్య కమిషన్



**తిరుమల:** తిరుమల నెయ్యి కల్తీ జరుగుతుందని తెలిసి కూడా వైఎస్సార్సీపీ హయాంలో అప్పటి టీటీడీ అధికారులు కళ్లు మూసుకున్నారని ఏకసభ్య కమిషన్ నిగ్గు తేల్చింది. నిబంధనలను మార్చడం వల్ల అనుభవం, సామర్థ్యం లేని డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని వెల్లడించింది. అప్పటి అధికారులు సరఫరాదారులకు అనకూలంగా వ్యవహరించి ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీ పడటంతో పాటు లడ్డూ పవిత్రతను దెబ్బతీశారని పేర్కొంది.వైఎస్సార్సీపీ హయాంలో టీటీడీలో నెయ్యి కొనుగోళ్ల కుంభకోణానికి తీవ్రమైన సంస్థాగత లోపాలు, అప్పటి అధికారుల నిర్లక్ష్యం, విధి నిర్వహణలో వైఫల్యం, టెండర్ నిబంధనల్ని, డెయిరీల తనిఖీల్ని ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చడం, నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసీ కళ్లుమూసుకుని వ్యవహరించడం ప్రధాన కారణాలుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్‌కుమార్ కమిషన్ నిగ్గుతేల్చింది. నాణ్యతా ప్రమాణాల్ని పాటించడంలో అప్పటి ఈవో, అదనపు ఈవో, సీఏవో, జనరల్ మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొంది. నెయ్యి కొనుగోళ్లకు సంబంధించి ప్రతి కమిటీలోనూ కొందరే సభ్యులుగా ఉండటం, కమిటీలోని డెయిరీ నిపుణుల్లో కొందరినే పదేపదే నియమిం చడం వల్ల పక్షపాతంతో, సరఫరాదారులకు అనుకూలంగా వ్యవహరించారని, పారదర్శకత కొరవడిందని నిర్ధారించింది. ఆహార భద్రత, ప్రజల ఆరోగ్యం రాజీ పడ్డారని పేర్కొంది. శ్రీవారి లడ్డూ ప్రసాదం పవిత్రతను దెబ్బతీశారని తెలిపింది.

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై

# పరువు నష్టం దావా



**కామారెడ్డి, మే 2:** కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డికి నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు పరువు నష్టం దావా నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని హైకోర్టు న్యాయ వాది సుమంత్ వెల్లడించారు. శనివారం మీడియాతో న్యాయవాది మాట్లాడుతూ.. కేసు వివరాలను తెలియజేశారు. గత ఫిబ్రవరి 17, 21 తేదీల్లో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కుమారుడు ఇలియాస్‌పై అత్యాచారం కేసు ఉందని అనుచి త వ్యాఖ్యలు చేశారని, నిరాధార ఆరోపణలు చేశారని న్యాయవాది తెలిపారు. వాస్తవాలు వక్రీకరించి తన పరువుకు నష్టం కలిగించారని, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇలియాస్ కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.

# బీ ఆర్ఎస్ శాసన సభ విప్ కె .పి .వివేకానంద





ప్రజా పాలన ప్రగతి నివేదిక 99రోజుల కార్యక్రమం అన్నారు,అందులో భాగంగా 60రోజులు కావస్తుంది.
ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచించే కాలం నడుస్తోంది.
మొదటి దఫా తీసుకున్న దరఖాస్తులు తో కాలం గడిపారు.
గతంలో పెన్షన్ కోసం ,ఇండ్ల కోసం,స్థానిక సమస్యల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు.సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా ఉన్న పథకాలు కూడా అమలు చేయడం లేదు.
ఏ ఒక్క వర్గాన్ని కూడా మంచి చేయడం లేదు
ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది.
99రజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంకు నిధులు లేవు విధులు లేవు.ఇది ప్రభుత్వం మేము ఉన్నామని చెప్పడానికి తప్ప ఇందులో ప్రజలకు చేసేది ఏం లేదు99రోజుల ప్రణాళిక కాదు 900రోజుల్లో కూడా ఎలాంటి హామీలు అమలు చేయలేదు
మీరు ఇన్ని రోజులు అవుతుంది మీరు ఏం చేయలేదు
చేయని హామీలు పై ఒక్కసారైనా సమీక్ష చేసుకున్నారా
ముఖ్యమంత్రి మీ శాఖ దుస్థితి ఘోరంగా ఉన్నది
రాష్ట్రంలో ఇవాళ త్రాగు నీరు లేక బిందలతో రోడ్డెక్కుతున్నారు.
గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు మీకు నీళ్ళు ఇవ్వకపోతే నేను ఓటు అడగను అని చెప్పిన నాయకుడు కేసీఆర్.
నీళ్లు ఇచ్చాకనే ఓట్లు అడిగిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్.
పట్టణ ప్రగతి,పల్లె ప్రగతి అద్భుతమైన ప్రగతి నివేదిక కార్యక్రమం చేశాం ఇవళ విద్యా శాఖ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నది అంత అయోమయం ఆగమాగం.
హోమ్ శాఖ కూడా ముఖ్యమంత్రి వద్దనే ఉన్నది లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో అదరికీ తెలుసు.
ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా గందరగోళంగా ఉన్నాయి.
ఆర్థికంగా ఉన్నవారికే ఇండ్లు ఇస్తున్నారు.స్వయంగా మంత్రి ముందే నాకు కొడుకు లండన్ లో ఉన్నాడు,నా బిడ్డ ప్రభుత్వ ఉద్యోగి అని చెప్పిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు.మనుషులు లేని దగ్గర భవిష్యత్తు నగరం అంటూ అన్ని అక్కడే చేస్తున్నాడు
ప్రజా పాలన 99రోజుల కార్యక్రమం ఏదైతే ఉన్నదో ప్రజలను వంచించే పాలన
రాష్ట్రంలో చాలా చోట్ల విద్యుత్ సరఫరా సరిగా లేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ పేలిపోతున్నాయి.
ప్రభుత్వం పథకాలు మీరు ప్రకటించిన రాజీవ్ యువ వికాసం ప్రకటించి సంవత్సరం అయింది.ఒక్కరికైనా అందిందా.
99రోజుల కార్యక్రమం అనేది బూటకం తప్ప ఇందులో జరిగేది ఏం లేదు
రైతు భరోసా,రైతు బీమా ఇందిరమ్మ ఇండ్లు ఏది తీసుకున్న అరకొర తప్ప ఏది కూడా పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు.
కేటీఆర్ తో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.
పై ఇవాళ సమావేశములో చర్చించడం జరిగింది.
ఓటర్ నమోదు,తదితర అంశాలపై కేటీఆర్ దగ్గర చర్చ జరిగింది
పార్టీ సభ్యత్వం పై కూడా సమావేశం లో చర్చించడం జరిగింది.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన డిక్లరేషన్ పై కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించడం జరిగింది.
కేసీఆర్ అంటే సదా సీదా నాయకుడు కాదు.
14 యేండ్ల పాటు ఉద్యమం నడిపి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్.
తెలంగాణ సాధించిన కీర్తి కేసీఆర్ ది.
కేసీఆర్ ను తెలంగాణ సమాజం మొత్తం పెద్ద దిక్కుగా భావిస్తారు.కేసీఆర్ పైన కవిత చేసిన వ్యాఖ్యల పట్ల యావత్ తెలంగాణ సమాజం చీత్కరించుకుంటుంది.కేసీఆర్ పైన కవిత చేసిన వ్యాఖ్యలతో ఆమె విలువలను కోల్పోయారు.
కవిత వ్యవహార శైలి తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తుంది.
కవిత ఎవరిచేతిలో కీలుబొమ్మనో ప్రజలకు అర్థమైంది.
రాజకీయంగా కవితకు కేసీఆర్ అనేక అవకాశాలు ఇచ్చారు.
ఇచ్చిన అవకాశాలు కవిత నిలుపుకోలేక పోయారు.
కవిత రాజకీయ నాయకురాలిగా పనికిరారు.
తెలంగాణకు శ్రీరామ రక్ష బిఆర్ఎస్ నే.
మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
రేవంత్ రెడ్డి మోసాలు,ఘోరాలు ఎలా ఉన్నాయి అంటే చెప్తే భారతం వింటే రామాయణం అంత.99రోజుల ప్రణాళిక అనిపెట్టుకున్నారు.ప్రజలు పాల్గొంటున్నారా.
అధికారులు కూడా బలవంతంగా పాల్గొంటున్నారు.
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందు కూడా ఇదే జరిగింది.
ఆర్థికంగా ఉన్న ఆమెకు ఇల్లు ఇచ్చారు అయితే ధన్యవాదాలు చెప్పేందుకు పిలిశారు.ప్రజా పాలన ప్రగతి నివేదిక లో కేసీఆర్ పథకాలు ఎలా ముందుకు తీసుకుపోతున్నాం కొత్త పథకాలు ఎలా అమలు అవుతున్నాయి అని పెడితే బాగుటుంది ప్రెగ్నెన్సీ మహిళలకు ఇచ్చే న్యూట్రీషన్ కిట్ కూడా తీసేశారు.
కిట్ ఇస్తే బాగుటుంది.నీకు కేసీఆర్ కిట్ అని నచ్చకపోతే రేవంత్ కిట్ అని పెట్టుకో లేదా రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ కిట్ అని పెట్టుకో కానీ న్యూట్రీషన్ కిట్ ఇస్తే బాగుండు కదా రేవంత్ రెడ్డి.దోమల నివారణ మందు కొట్టే దిక్కులేదు కానీ,ప్రజా పాలన 99రోజులు అని పెట్టారు.మేము అధికారంలో ఉన్నప్పుడు పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి అని పెట్టీ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అనాడు పల్లెల్లో చెత్త ఎత్తేందుకు ట్రాక్టర్లు ఇస్తే ఇప్పుడు అందులో డీజిల్ పోసేందుకు కూడా డబ్బులు లేవు.
ఇది నీ ప్రభుత్వం పని తీరు.పట్టపగలు వికారాబాద్ లో దొంగలు పడుతున్నారు అంటే నీ శాఖ ఎలా ఉందో అర్థం అవుతుందివిద్యా శాఖ వెలుగు వెలుగుతుంది.రోడ్ల పై ఊగుతుంది.
రేవంత్ రెడ్డి నీ గణకర్యం వల్ల విద్యార్థులు రోడ్డెక్కారు.
నివు మూడు శాఖలు నిర్వర్తిస్తున్నావు కదా ఏవిధంగా ఉన్నాయో అర్థం అవుతున్నాయి.వీటిపై చర్చ పెడితే బాగుటుంది.
మా వికారాబాద్ లో రైతుల భూములు గుంజుకున్నారు అంటే హరీష్ రావు వస్తున్నాడు అంటే ఎక్కడిక్కడ మమ్ములను హరీష్ రావు ను హౌస్ అరెస్ట్ చేశారు హరీష్ రావు వస్తే ముందే మద్యలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.
అదే కవిత వస్తే ఆమెకు రక్షణగా 100మంది పోలీసులు వచ్చారు.ఆమె ధర్నా చేసుకొని వెళ్ళింది.
అంటే కవిత వెనుక ఎవరు ఉన్నారో అర్థం అవుతుంది రేవంత్ రెడ్డి.ఉన్న సిటీ నీ డెవలప్ చేయమంటే నేను ఫ్యూచర్ సిటీ నీ చేస్తాను అంటున్నావ్.రేవంత్ రెడ్డి చేస్తున్న పనుల వలన కాంగ్రెస్ పార్టీ 15నుండి 20 యేండ్ల వరకు కనిపించదు.రోడ్లపైమక్కలు పోశారు అవి కొనే దిక్కు లేదు.ఇది కదా నివు చర్చ పెట్టాల్సింది.రేవంత్ రెడ్డి పోతేనే కేరళంలో గెలిస్తే రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ కి చేతన కావడం లేదా.సహకార సంఘాల ను నామినేట్ చేయాలి అంటున్నావు
అందులో స్వయాన రైతులు ఉంటారు,అందుకే రైతులను ఎదుర్కొనే దమ్ము లేక ఎన్నికలు లేకుండా చేస్తాము అంటే కోర్టులో చుక్కెదురు అయే.కాంగ్రెస్ డిక్లరేషన్ పై సభ పెడతాం అంటే వరంగల్ లో బిఆర్ఎస్ సభ 6న పెడితే రేవంత్ రెడ్డి 5,6,7తేదీలో సభ పెడతాం అని రేవంత్ రెడ్డి అంటున్నారు

# మనుషులు రాసిన మరణ శాసనం.



భూమి మీద అనేక జీవరాశులు మనుగడ సాగిస్తూ జీవిస్తున్నాయి అందులో అన్నింటికీ మనిషి తనకున్న జ్ఞానంతో అన్ని జీవరాశులకన్న మిన్నగా బతుకుతున్నాడు ,తన సౌకర్యం కోసం ప్రకృతినీ పర్యావరణాన్ని పాడుచేస్తూ సహా ఇతర జీవరాశులకు బతకలేని పరిస్థితులను కల్పించే విధంగా తన జీవన ప్రయాణం సాగిస్తున్నాడు.తన సౌకర్యం జిహ్వాచాపల్యం కోసం అనేక జీవ చరాల ను చంపి తింటున్నాడు.అనేక చెట్లను నరికేస్తూ ప్రకృతి ని పాడు చేస్తున్న సందర్భం.
ప్రస్తుత పరిస్థితుల్లో తన అవసరాలకోసం ప్లాస్టిక్ వాడకాన్ని దైనందిన జీవితం లో నిత్యకృత్యం చేసుకున్నాడు.ప్లాస్టిక్ వాడకం తో తమ ఆరోగ్యానికి హాని చేటు తెచ్చుకుంటున్నారు
తాము వాడుకొని పడేసిన పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను మూగ జీవాలైన పశువులు తెలియక తమ ఆహారంగా భావించి నిరుపయోగ ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ప్రాణాలు కోల్పోతున్న సందర్భం నేడు నెలకొని ఉన్నది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసి పోని గుణాలను కలిగి భూమిని పర్యావరణ వ్యవస్థ ను నాశనం చేస్తున్నది.మనం మన అవసరాల కోసం వాడే ప్లాస్టిక్ బ్యాగులు అవసరం తీరాక బయట పడేస్తున్నాం .వాటిని కొన్ని మూగ జీవాలైన పశువులు ఇ తరములు తిని ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందివాటి ప్రాణాలు పోయి శరీరం కుళ్ళి బొక్కలుగా మిగిలినా తాము తిన్న ప్లాస్టిక్ అవశేషాలు అలాగే ఉండడం చూస్తున్నాం.మనిషి జ్ఞనం తన మెరుగైన జీవన విధానం కోసం అనేక కొత్త కొత్త ఆవిష్కరణలు తెచ్చుకునీ జీవ వైవిధ్యం ను హరిస్తూ ఇతర సహచర మూగ జీవచరాలకు మనుగడ లేకుండా చేస్తూ తన మనుగడను ప్రమాదం లోకి నెట్టి వేసుకుంటున్నాడు మనిషి జ్ఞనం పెంచుకోవడం లో తప్పులేదు గానీ అది ఇతర జీవులకు తనకు ముప్పుగా మారే ప్రమాదకారిగా ఉండడం సర్వత్రా సహేతుకం కాదన్నది .....మన ఆలోచనలు ప్రవర్తనలు నూతన ఆవిష్కరణలు సర్వే ప్రాణి సుఖీభవ అనే విధంగా ఉండాలని ఉంటాయని కోరుకుందాం

**డా విజయకుమార్ జాతీయ అవార్డ్ గ్రహీత**

## వార్డుకి లక్ష 20 వేల రూపాయల తో 7.5 న్యూ మోటారు మంజూరు చేయించిన కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.

**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**



22వ వార్డు పరిధిలోని న్యూ రామ్ నగర్లో ఉన్నటువంటి బోరు పలు మార్లు రిపేరు చేపించినప్పటికీ స మస్య తలెత్తడంతో ప్రజలకు నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లడంతో ఎమ్మెల్యే వెంటనే స్పం దించి,7.5 న్యూ మోటారు మంజూ రు చేయమని అధికారులను ఆదే శించడం జరిగింది.సుమారు లక్షా 20 వేల రూపాయలతో నూతన 7.5 న్యూ మోటారు బిగించడం జరిగింది.వేసవిలో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే కి మరియు సహకరించి న అధికారులకు వార్డు ప్రజల తర పున కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మహేందర్,దేవేందర్,మునిసిపల్ సిబ్బంది కృష్ణ,మహేష్ తదితరు లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు అంశంపై సమీ క్షా సమావేశం. పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**

భువనగిరి నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలోధాన్యం కొనుగోళ్ల పై జిల్లా అధికారులతో సమీక్షా స మావేశంనిర్వహిం చడం జరిగింది.గత రెండేళ్లుగా ధాన్యం కొనుగో లు వ్యవస్థను గణనీయంగా బలో పేతం చేస్తూ,గతపదేళ్లలోచేయని విధంగా రైతులకు అనుకూలమై న చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచే స్తోందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాని కి గరి ష్టంగా48 గంటల లో పే రైతుల బ్యాంక్ ఖాతా ల్లోడబ్బులు జమ అవుతున్నాయని స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని ప్రతి కొనుగో లు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షి స్తూ,ఎక్కడ సమస్య వచ్చినా అక్కడికక్కడే పరిష్కారం చూపి స్తున్నామని తెలిపారు.
మూసి పరివాహక ప్రాంతం కావ దంతో కొంతమేరతాలు సమస్య ఉన్నప్పటికీ,అధికారుల సమన్వ యంతో దాన్ని సమర్థంగా అధి గమిస్తున్నామనిచెప్పారు.ఖీజ×,సివిల్ సప్లైయిస్ శాఖలు ని ర్దేశించిన ప్రమాణాల ప్రకారం జిల్లా లోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి భువనగిరి నియోజకవర్గం లోనే నమోదవుతుండటం గర్వకారణ మని పేర్కొన్నారు.రైతులు అధికంగా ఉత్పత్తి చేయ డం వల్ల కొన్నిచోట్ల తాలు శాతం పెరగడంతో మిల్లర్లుకొంత ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని,అయి నప్పటికీ రైతుల ప్ర యోజనాలను దృష్టిలో పెట్టుకొని 3-7 శాతం తా లు ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగో లు చేస్తున్నామని వెల్లడించారు.ధాన్యంఎక్కువ రోజులు నిల్వ ఉం టే తేమ శాతం తగ్గిపోవడం వల్ల రైతులకు నష్టం కలగకుండా వేగ వంతమైన కొనుగోలు ప్రక్రియను అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ అధికారులు ప్రతి క్షణం అప్రమత్తం గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నా యకులు తదితరు

## కరెంట్ వైర్ లతో ఇబ్బంది పడుతు న్న బస్తీలో స్తంభం ఏర్పాటు ఏర్పా టు చేసిన కౌన్సిలర్ బెండ స్వరూ ప లాల్ రాజ్.





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**

వార్డులో గత 10సంవత్సరాల నుండి కరెంట్ వైర్ లతో ఇబ్బంది పడుతున్న బస్తీ వాసులకు ఉపశ మనం లభించింది.ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్ర మోద్ కుమార్ లు ఎన్నికల్లో ఇచ్చి న వాగ్దానం మేరకు ఈరోజు నూత న కరెంటు స్తంభం ఏర్పాటు చేయ దం జరిగింది.
స్తంభాన్ని ఏర్పాటు చేసినందుకు బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు,వార్డ్ ప్రజలు పాల్గొ న్నారు.

# పిజెఆర్ అవార్డ్ ప్రకటన పై హర్షం వ్యక్తం చేసిన కర్క నాగరాజు

**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 2**

మేడే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ గారు రవీంద్ర భారతిలో వచ్చే సంవత్సరం నుండి అర్హులైన కార్మికులకు పీజేఆర్ లైఫ్ టైమ్ అవార్డ్ ఇస్తామని ప్రకటించడం పట్ల కూకట్పల్లి పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దివంగత నేత కార్మిక నాయకుడు పీజేఆర్ పేరు పై లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్ ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, కార్మిక శాఖ మంత్రి గారికి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పీజేఆర్ గారికి న్యాయం జరిగింది. గత సంవత్సరం గచ్చిబౌలి లో ఫ్లైఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్ తరాలకు కూడా పీజేఆర్ పేరు గుర్తుండే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేశారు. పీజేఆర్ గారు కాంగ్రెస్ పార్టీకి కార్మిక లోకానికి చేసిన సేవలు మరువలేనివి.1995 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని సి.ఎల్.పి నాయకుడిగా కేవలం 26 మంది ఎమ్మెల్యేల తో అప్పటి ప్రభుత్వాన్ని ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం



చేశారు.స్వపక్షం అయిన విపక్షం అయిన ప్రజా సమస్యలపై తన గళాన్ని విప్పి సమస్యలను పరిష్కరించారు.హైదరాబాద్ నగరంలో స్లామ్ బస్తీలలో పేదప్రజల నివసిస్తునున్నరంటే అది పీజేఆర్ కృషి వల్లనే,610 జీవో, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటరీ , ఆలమట్టి డ్యామ్, ముల్కీ నిబంధనలు,హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలు, మరియు గోదావరి జలాలు, భవిష్యత్తు ను దృష్టి లో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో కావాలని ఢిల్లీ కి వెళ్లి అప్పటి మెట్రో పితామహుడు శ్రీధర్ ను కలిసి పోరాటం చేశారు.పెద్దమనుషుల ఒప్పందం , తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై అసెంబ్లీ లో ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది.అన్న అంటే నేను ఉన్న అనే విధంగా రాష్ట్రం లో ఎవ్వరికి ఎ కష్టం వచ్చిన స్పందిస్తూ కార్మికుల సమస్యలపై యాజమాన్యాలతో నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఐడిల్ పరిశ్రమలో 20 మంది కార్మికులు డిటనేటర్ పేలి మరణిస్తే యాజమాన్యాన్ని ఒప్పించి అప్పట్లో ఒక్కొక్కరికి 15 లక్షలు,మెడికల్ ట్రీట్మెంట్, మరియు కుటుంబసభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇప్పించడం దేశంలోనే చర్చనీయాంశం అయ్యింది. శ్రీమతి సోనియా గాంధీ గారు పీజేఆర్ చేసిన పనిని అభినందించారు. కూకట్పల్లి ముసాపేట్ ప్రాంతంలో శ్రీకాకుళం కు చెందిన వలస కార్మికులు సెప్టిక్ ట్యాంకు లో గాలి ఆడక చనిపోతే యాజమాన్యం తో పోరాడి ఒక్కొక్కరికి 15 లక్షలు ఇప్పించారు. ఇలా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తన సమస్య గా భావించి కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వారు చేసిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వచ్చే సంవత్సరం నుండి లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్ కార్మికులకు ఇస్తామని ప్రకటించడం పట్ల నిజమైన కార్మిక నాయకుడికి ఘనమైన నివాళి అర్పించినట్లయింది. తన తండ్రి చేసిన సేవలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విజయం సాధించిన ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## కుంభం కీర్తి రెడ్డిని సన్మానించి స్వా గతం పలికిన 8వ వార్డు కౌన్సిలర్ తాహెరా మజార్ పాశ.

**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**



కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 8,9,10 వ తేదీల్లో నిర్వహించే జాబ్ మేళ పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమానికి 8వ వార్డు పరిధిలో ని న్యూ డైమెన్షన్ స్కూల్ కి విచ్చే సిన యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డికి స్వాగతంపలికి సన్మానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, అను బంధ సంఘాల నాయకులు పాల్గొ న్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి.

**- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.**



**ఎల్.బి.నగర్,మే 02,తేహేల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
బాధిత బంధువు రాధిక కి రెండు లక్షల రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి.లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జనప్రియ నందు నివాసం ఉండే చంద్రశేఖర్ రెడ్డి నరాలకు సంబందించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు)ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు మాధవరం నర్సింహా రావు,రుద్ర యాదగిరి నేత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ శోభాయాత్ర కరపత్రం ఆవిష్కరిస్తున్న శ్రీ శ్రీ శ్రీ విశ్వానంద గురూజీ మరియు శ్రీ పాంచజన్య గీతా పారాయణం సశీగ సభ్యులు



## .పదో తరగతి విజేతలకు గీతాంజలి స్కూల్ సత్కారం



**కూకట్‌పల్లి న్యూస్ మే 2**
పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ యాజమాన్యం శనివారం ఘనంగా సత్కరించింది. ఒత్తిడి లేని విద్యతో పాటు ఐఐటీ ఫౌండేషన్ కోర్సులు అందించడం వల్లే విద్యార్థులు పోటీ పరీక్షల్లో ముందంజలో నిలుస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన బోధనతో విద్యార్థులను ఉన్నత చదువులకు సన్నద్ధం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## హోటల్‌లో అగ్ని ప్రమాదం.. ముగ్గురిని కాపాడిన ఫైర్ సిబ్బంది..!




**కొండాపూర్, మే 2 :** గచ్చిబౌలి అంజయ్య నగర్‌లోని ఓ హోటల్‌లో అగ్నిప్రమాదం( జరిగింది. ప్రధాన రహదారిపై ఉన్న డిలైట్ ఇన్ లక్జరీ రూమ్స్ హోటల్‌లో శనివారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో, దట్టంగా పొగ అలుముకుంది. అయితే.. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ముగ్గురిని సురక్షింతగా బయటకు తీసుకొచ్చారు.షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడం గమనించిన డిలైట్ ఇన్ లక్జరీ రూమ్స్ హోటల్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటల్లో చిక్కుకున్న ముగ్గురు వినియోగదారులను సురక్షితంగా కాపాడారు. అనంతరం ఫైరింజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. సరైన సమయానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# వంట కార్మికులకు నెలకు 10వేల వేతనం ఇవ్వాలి. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**
మధ్యాహ్న భోజన వంట కార్మికు లకు రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఎన్నికల మ్యాని ఫెస్టోలో ప్రకటించిన విధంగా నెల కు10వేల వేతనంవెంటనే ఇవ్వాల ని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు.
భోజన వంటకార్మికుల జిల్లాస్థాయి సమావేశం బాగుల వసంత అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశానికి ఇమ్రాన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా వంట కార్మికులు గా గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్నారని,వీరికి సరైన జీతాలు గానిఇతర సౌకర్యాలు ఏమి కల్పిం చకుండా ప్రభుత్వము శ్రమ దోపిడీ చేస్తున్నాదని,రాష్ట్ర ప్రభుత్వశీ సెం ట్రలైజ్డ్ కిచెన్ పేరుతో అక్షయపాత్ర వారికి అప్పచెప్పే ఆలోచనను వెం టనే విరమించుకోవాలని,రాష్ట్రం లో 54,200 మంది వంట కార్మికు లుగా పనిచేస్తున్నారని,ఈ పథకా న్ని సెంట్రలైజ్డ్ కిచెన్ అక్షయపాత్ర కు అప్పచెపితే వీరి ఉపాధి పోయే ప్రమాదము




ఉన్నది కావున ప్రభు త్వము సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎప్పటికప్పుడు పిల్లలకు వేడివేడి భోజనం అందించాలని చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మి కుల పొట్టలు కొట్టే విధంగా ప్రైవే ట్ వాళ్లకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని అయన ఆరోపించా రు.వెంటనే ప్రభుత్వము స్పందిం చి కార్మికుల యొక్క హక్కులను కాపాడాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌక ర్యం కల్పించాలని మేనిఫెస్టో పెట్టి న విధంగా పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రతి నెల 5వ తేదీ లోప ల బిల్లులు జీతాలు ఇవ్వాలని, అందరికీ పని భద్రత కల్పించాల ని,కోడిగుడ్లు వంటసామాను ప్రభు త్వ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.
జూన్ 5 6 తేదీల్లో హైదరాబాద్లో జరిగే 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంద ర్భంగా ఇమ్రాన్ పిలుపునిచ్చారు.

# గండి రామా వరం గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా నిలుస్తా నన్న చెవుల కుమార్

**(జనగామ మే 2 తెహెల్క న్యూస్ జనగామ ప్రతినిధి)**
జనగామ జిల్లా నర్మెట మండలం గండి రామవరం సర్పంచ్ చేవుల కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మమ్ములను నమ్మి ఓటీ వేసినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు గ్రామంలో ముఖ్యంగా నా సొంత డబ్బులతో గ్రామపంచాయతీ కట్టిస్తాను అలాగే గ్రామంలో అంగన్వాడి సెంటర్స్ నిర్మిస్తాము గ్రామంలో చెక్ డాన్స్ విద్యుత్ నిర్మిస్తాం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుపుపరిచాము అలాగే గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం అలాగే గ్రామంలో సాగునీరు తాగునీరు సమస్య లేకుండా చూసుకుంటూ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా కోరిక అని తెలిపారు





# వ్యాపార రాజకీయ పార్టీల యుగం పోయి ప్రజల పార్టీల యుగం రానుంది

- ◆టి ఆర్ పి వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న
- ◆పెద్ద సంఖ్యలో టి ఆర్ పి లో చేరిన మాజీ మావోయిస్టులు
- ◆అడవి బిడ్డల అండతో రాజ్యాధికారం దిశగా టి ఆర్ పి మల్లన్న ప్రసంగంతో ఆధిపత్య రాజకీయ పార్టీల్లో ఆందోళన టి ఆర్ పి రాష్ట్ర అధ్యక్షురాలుగా పటేల్ వనజ
- ◆తెలంగాణ రాజ్యాధికార పార్టీలో సంచలన రాజకీయ పరిణామం
- ◆అడవి బిడ్డల అండతో రాజ్యాధికారం దిశగా మాజీ మావోయిస్టుల భారీ చేరికలు





**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగేలా సరికొత్త సమీకరణాలు ప్రారంభమయ్యాయి. అణిచివేతకు గురైన వర్గాల గొంతుకగా ముందుకు వస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ లోకి మాజీ మావోయిస్టులు భారీగా చేరడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తీన్మార్ మల్లన్న అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో పీపుల్స్ వార్ మాజీ నాయకురాలు పటేల్ వనజక్క ఆధ్వర్యంలో మాజీ మావోయిస్టులు, ఇతర సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో చేరారు. అంతకుముందు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్న నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజాస్వామ్య మార్గంలో తమ పోరాటాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ చేరుకుని సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మావోయిస్టు దళ కమాండర్ పటేల్ వనజక్క అధ్యక్షతన వందలాది మంది అడవి బిడ్డలు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం టీఆర్‌పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.

**మల్లన్న ప్రసంగం - ఆధిపత్య పార్టీలపై తీవ్ర విమర్శలు**

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు నక్సలైట్లను, వారి సిద్ధాంతాలను వాడుకొని వదిలేశారని తీవ్రంగా విమర్శించారు. గతంలో రాజకీయ పార్టీలు అవసరాల కోసం మాత్రమే ఉద్యమకారులను ఉపయోగించుకున్నాయి కానీ వారికి అసెంబ్లీ వేదిక ఇవ్వలేదని అన్నారు. వనజక్క వంటి నాయకురాలు మన పార్టీలోకి రావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఆమె పోరాట జీవితం ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అడవిలో మీరు సాధించాలనుకున్న లక్ష్యాలను ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా సాధిద్దామని పిలుపునిచ్చా రు. ఇది వ్యాపార పార్టీల యుగం కాదని ప్రజల పార్టీ రాజా ్యధికారానికి రావాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.

**టి ఆర్ పి రాజకీయ కీలక నిర్ణయాలు**

టీఆర్‌పీ ఈ సందర్భంగా తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణను స్పష్టంగా వెల్లడించింది మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని పార్టీతో పాటు అధికారంలో 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేస్తామని తెలిపారు. మాజీ మావోయిస్టుల సలహాలు, ఆమోదంతోనే పార్టీ మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తామని తెలిపారు. ప్రజలను చైతన్యం చేయడం కోసం జూన్ రెండు నుండి రాష్ట్రవ్యాప్త పాదయాత్ర ప్రారంభిస్తామని, భువనగిరిలో వేలాది మంది మాజీ నక్సలైట్లతో మహా గర్జన సభ నిర్వహిస్తామని మల్లన్న తెలిపారు.

**మాజీ మావోయిస్టుల భావోద్వేగ వ్యాఖ్యలు**

పార్టీలో చేరిన మాజీ మావోయిస్టు నాయకులు పటేల్ వనజక్క మాట్లాడుతూ ఏండ్ల తరబడి మేము అడవుల్లో జీవిస్తూ, పీడిత వర్గాల కోసం పోరాటం చేశాం. కానీ మా లక్ష్యాలు పూర్తిగా నెరవేరలేదని, ఇప్పుడు మల్లన్న మమ్మల్ని ప్రజాస్వామ్య మార్గంలోకి తీసుకువస్తూ, అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులుగా నిలబెడతామని హామీ ఇచ్చారని అన్నారు. మేము అనుకున్న మార్పులను చట్టాల రూపంలో తీసుకురావడానికి ఇది ఒక చివరి అవకాశమని భావించి టీఆర్‌పీలో చేరుతున్నామని తెలిపారు. మా భావజాలం కలిగిన వేలాది మంది త్వరలోనే భారీగా పార్టీలో చేరతారని తెలిపారు. వేల సంవత్సరాల నుండి అణచివేయబడిన ఈ దేశ శ్రమజీవులు, ఉత్పత్తి కులాల వారు మెజార్టీ బహుజన వర్గాల విముక్తి కోసం సర్దార్ సర్వాయి పాపన్న, ఛత్రపతి శివాజీ, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు ఎంతో మంది మహనీయులు త్యాగపూరిత ఉద్యమాలు చేశారని, స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నా నేటికి మెజార్టీ ప్రజలైన బహుజనులకు మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారినాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తీవ్ర అణచివేతకు వ్యతిరేకంగా నాలాంటి ఎంతోమంది ఉద్యమకారులు అమరులయ్యారని, ఆ అమరుల ఆశయ సాధనకు టి ఆర్ పి పార్టీలో చేరి పని చేస్తానని అన్నారు. ఈ చేరికలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి. ముఖ్యంగా పీడిత వర్గాలు, అడవి ప్రాంతాల ప్రజలు, ఉద్యమకారుల మధ్య టీఆర్‌పీకి కొత్త జవసత్వాలను అందించే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీలో పీడిత వర్గాల గొంతు వినిపించాలంటే అది టి ఆర్ పి ద్వారానే సాధ్యమని మల్లన్న స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో రాజ్యాధికారం సాధించడం లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీల చేరిన వారిలో స్వర్ణక్క, అనసూర్య, గిరిగాని బిక్షపతి గౌడ్, న్యాయవాది జన్ను పద్మ, చిలువేరు రమ్య, తాడూరి మోహన్, ఐరబోయిన రాజు యాదవ్, ఉపేంద్ర, స్వరూప, బాబన్న, స్వామి, గాలీబు సన్నీ, సరిత, కృష్ణ, గణేష్, పుట్టి రవి, తక్కలపల్లి రవి, ఏపూరి సాయికృష్ణ, స్వర్ణక్క, గోపు గోవిందు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు వట్టే జానయ్య, బుర్ర మల్లేశం, నీరజ గౌడ్, మదన్ మోహనాచారి, ఎలబోయిన ఓదెలు, లింగం, మాదం రజనీకుమార్ యాదవ్, మార్క శ్రీనివాస్, గట్ల రాజన్న, వెంకటేష్ గౌడ్, ఐనవోలు మల్లికార్జున శాస్త్రి, పుట్ట రాజు మాదిగ, భద్రకాళి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం,
మే 03, 2026

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం



# తెలంగాణ 2027 జనాభా లెక్కల స్వీయ గణనలో పాల్గొని వివరాలను నమోదు చేసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు.






**వికారాబాద్.** ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... భారతదేశ జనాభా లెక్కలు 2027 కు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో 2026 ఏప్రిల్ 26 నుండి స్వీయ గణన అధికారికంగా ప్రారంభమైనది. మే 10 వరకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలకు అత్యధిక ప్రాముఖ్యత ఉంటుంది, ప్రజలంతా ఈ ప్రక్రియలో పాల్గొనాలి, ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలి.అధికారిక వెబ్‌సైట్ అయిన లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికా రచన, సుపరిపాలన, సమానాభివృద్ధికి జనాభా లెక్కలు ఒక పునాది రాయి వంటివి. స్వీయ గణన సమగ్ర సమాచార సేకరణకు బలమైన పునాది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ను త్వరగా పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.







**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** సంస్థనారాయణపూర్ మండలం పుట్టపాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయనీ,అవి ఏ దశలల్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు పూర్తి అయినంత వరకు లబ్దిదారుల అకౌంట్ లలో బిల్లులు వచ్చాయా అనిఅడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మా ణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...





**హైదరాబాద్:** ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పనిచేశారు ఉద్యోగుల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నాం ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీఖున వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నాం. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించాం ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం నిర్వహించాం. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న టీచర్ల బదిలీలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తిచేశాం. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కార్డుల ప్రతిపాదనపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ రెండేళ్లలో ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టాం. వందరోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ. 6 వేల కోట్లు చెల్లిస్తాం. ఈ నిధులను ఖర్చు ప్రాధాన్యతల నిర్ణయం మీదే.. పీర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని ఆదేశించాం రిపోర్టు ఆధారగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటాం జూన్ 1 లోగా ఆరోగ్య భద్రత కార్డులను ఉద్యోగులకు అందిస్తాం. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలి. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం... మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మా

## బో'నమో' దుర్గమ్మ.. నర్సాయపల్లిలో వైభవంగా ఉత్సవం..! మద్దూరు (ధూళిమిట్ట),

**మద్దూరు (ధూళిమిట్ట), మే 02 :** మద్దూరు మండలంలోని నర్సాయపల్లిలో ఏప్రిల్ 29న ప్రారంభమైన దేవతామూర్తుల ప్రతిష్ఠాపనోత్సవాలు ముగిశాయి. శనివారం నూతనంగా ప్రతిష్టించిన దుర్గమ్మకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం డప్పు చప్పుళ్లతో, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలు తీశారుభారీగా తరలివచ్చిన మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆలయం వరకు వెళ్లారు. అనంతరం దుర్గమ్మకు బోనాలను నైవేద్యంగా సమర్పించారు. రాత్రి దుబ్బు కళాకారుల ఆధ్వర్యంలో దుర్గమ్మ కథ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దుర్గమ్మ పండుగ కోసం వివిధ ప్రాంతాల నుంచి జనం పెద్ద సంఖ్యలో రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.



# ప్రేమలేఖ రాసా.. అందుకుంటవా?



సినిమాల్లో తప్ప లవ్ లెటర్లు ఎలా వుంటాయో నాకు చాలా రోజుల వరకూ తెలియదు. మా నాన్నకు ఊరిలో ఉన్న మంచి పేరుకో, మేము మగపిల్లలతో ఎక్కువ చనువుగా ఉండకపోవడంతోనో, మరెందుకో తెలియదు గానీ, మాకెప్పుడూ ప్రేమలేఖలు రాలేదు. మా క్లాస్‌మేట్స్‌లో కూడా ఎవరికీ ప్రేమలేఖలు వచ్చిన దాఖలాలు లేవు.
మేము చూసిన కొన్ని సినిమాల్లో హీరోయిన్‌కి ప్రేమలేఖ ఎవరైనా ఇస్తే.. వెంటనే పరపరా చింపి ఇచ్చినవాడి ముఖాన్నే ముక్కలు చేసి విసవిసా నడిచి పోవడమో, అతని చెంప చెళ్లుమనిపించడమో, ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చేయడమో జరిగేది. అందుకని ప్రేమలేఖ అంటే అదేదో చాలా తప్పు విషయం అన్న ముద్ర పడిపోయింది. మరికొన్నేళ్లకు చలం 'ప్రేమలేఖలు' పుస్తకం చదివాకనే 'ప్రేమలేఖలు ఇంత బాగా కూడా రాయొచ్చా? వాటికి ఇట్లా సాహిత్య విలువ కూడా వుందా?' అనే భావన కలిగింది.ఇంతకూ విషయమేమిటంటే మా అక్క వాళ్ల క్లాసులో వెంకటేశ్వర్లు అనే పిల్లగాడు వుండేవాడు. అతడు తెలివైన విద్యార్థి. టెంత్ అయిపోగానే ఇంటర్ కోసం వరంగల్‌లో కాలేజీలో చేరాడు. అతనో ప్రేమలేఖ రాశాడు. ఎవరికో కాదు, మా కజిన్ కే! మా ఇద్దరు కజిన్స్ నా కంటే పెద్దవాళ్లే అయినా, నా తరువాత క్లాసులో వుండేవారు. అందులో సరళక్క చాలా ఆకర్షణీయంగా, ఉత్సాహంగా వుండేది. అందరితోనూ హుషారుగా మాట్లాడుతూ వుండేది. వాళ్ల మేనమామల్లో ఇద్దరు హైదరాబాదులో వుండడం వల్ల తను సెలవుల్లో హైరాబాదుకు వెళ్లేది.నేను ఇంటర్ లో చేరిన కొత్తలో ఓసారి సరళక్క హైదరాబాదులో నేనున్న యింటికి వచ్చింది. నాయనమ్మ ముందే నాతో 'రేపు సెలవే కదా, మా మామయ్య వాళ్లింటికి రావే రమా!' అని 'రేపు పంపించండి నాయనమ్మా!' అనడిగింది. 'దానిష్టం' అన్నది నాయనమ్మ. మొత్తానికి నేను వెళ్లిన కొద్దిసేపటికి సరళక్క నాతో 'మనం పబ్లిక్ గార్డెన్‌ల జూ పార్క్‌కు పోదామనే?' అనడిగింది. 'ఎందుకు?' అన్నాను నేను. కాస్సేపటికి 'నాకొక ఉత్తరం ఒచ్చిందే!' అని చాలాసేపు తటపటాయించి ఉత్తరం చూడమని నాకిచ్చింది. అది ఇలా ఉంది.
'మై డియర్! నేను హైదరాబాదుకు వచ్చాను. మనం ఎక్కడో ఒక దగ్గర కలుసుకుని మాట్లాడుకోవాలి కదా! నువ్వు పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జూ పార్క్ దగ్గరికి వచ్చే ఆదివారం మూడింటికి వస్తే మాట్లాడుకోవచ్చు. నువ్వు మీ ఇంటికి ఏవైనా పంపించాలంటే అక్కడికి తీసుకొస్తే నేను తీసుకపోయి ఇవ్వగలను. నీ ఫోటో చాలా బాగుంది. నువ్వు నవ్వుతుంటే శానా అందంగా వున్నావు. ఇంకా ఎన్నో మాట్లాడేవి వున్నాయి. మరి పింక్ డ్రెస్సు గానీ, బ్లూ డ్రెస్సు గానీ ఏసుకొని రా. ఎదురు చూస్తుంటా. తప్పక రావాలి.– ఇట్లు వెంకట్.'
వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఏహె! నేనెందుకిస్త? మా తమ్ముడు గిన ఇచ్చిండు గావొచ్చు!' అన్నది. ఆ తమ్ముడయినా ఎందుకు ఇవ్వాలో నాకేమీ అర్థం కాలేదు.
'మరి నువ్వు ఫొటోల మస్తు అందంగ ఉన్నవని రాసిండు గద! నీ ఫోటో ఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు దిగుతం గదా! అవ్వి నవ్వుకుంటు ఎందుకు దిగుతం? అందరికి ప్రభాకర్ ఫొటో స్టూడియో వెంకట నారాయణ ఒక్క తీరుగనే మొకమంత ముడుచుకున్నట్టు తీస్తడు గద! ఇది వేరే ఫొటోనా' అని కూడా అడిగాను. 'ఏమో! నా ఫోటో ఎట్ల పొయ్యిందో గూడ తెలుస్త లేదు' అంది.
'మరేం జేస్తవు ఇప్పుడు? పబ్లిక్ గార్డెన్‌కు పోతవా?' అన్నాను. 'కాదే! నాకస్సలు ఏం జెయ్యాల్నో అర్థమయిత లేదు. మనిద్దరం పొయ్యి గాయినకు జెప్దామా! గిట్ల లెటర్లు రాయొద్దని! మా ఇంట్ల తెలిస్తే తిడ్తరని!"గా దానికి అక్కడిదాంకా పొయ్యి చెప్పుడు ఎందుకు? పోకుంటె అయిపాయె! చూసి చూసి ఎళ్లిపోతడు"కాదే, అడ్రెస్సు పట్టుకోని ఇంటికొస్తె ఎట్ల? మా మామయ్య, అత్తయ్య, అందరుంటరు. నాకు భయమైతుందే!' 'ఒస్తే చెప్పొచ్చు.. ఇట్ల ఇంటికి రావొద్దని, లేకపోతె మీ మామయ్య తోనే చెప్పియ్యొచ్చు"అంతేనంటవా.? ఏమోనే.. నీకున్నంత ధైర్యం నాకు లేదు.' 'సరే గాని, నువ్వేమనుకుంటున్నవు?' అన్నాను. 'నీకు ఇష్టమేనా? ఇంట్రెస్టుందా?' అని అడగడం అప్పట్లో తెలియదు.'ఛీ ఛీ! నేనేం అనుకుంట! నాకసలు బాగ కోపమొస్తుంది' అంటూ మళ్లీ తనే 'రమా! నాకొక హెల్ప్ చేస్తవానే ప్లీజ్!' అడిగింది. చెప్పమన్నాను. 'పెదనాయనకు ఈ సంగతి చెబ్దామానే! మా నానకయితె కోపమొస్తది. పెదనాయిన ఏమనడు. వెంకటేశ్వర్లును పిలిపిచ్చి మందలిస్తడు. ఈ లొల్లి వుండదు. అయితే, లెటర్ నాకొచ్చిందని కాకుండ నీకొచ్చిందని చెబ్దాం. సరేనా!' అంది. పెదనాయన అంటే మా నాన్న. 'సరే..మా నానకే చెప్పుదాం తియ్యి, నువ్వు పరేషాన్ గాకు. నాకు ఒచ్చిందని చెప్పుడు ఎందుకు? నీకు లెటర్ ఒచ్చిందం
నేను ఇంటర్ లో చేరిన కొత్తలో ఓసారి సరళక్క హైదరాబాదులో నేనున్న యింటికి వచ్చింది. నాయనమ్మ ముందే నాతో 'రేపు సెలవే కదా, మా మామయ్య వాళ్లింటికి రావే రమా!' అని 'రేపు పంపించండి నాయనమ్మా!' అనడిగింది. 'దానిష్టం' అన్నది నాయనమ్మ. మొత్తానికి నేను వెళ్లిన కొద్దిసేపటికి సరళక్క నాతో 'మనం పబ్లిక్ గార్డెన్‌ల జూ పార్క్‌కు పోదామనే?' అనడిగింది. 'ఎందుకు?' అన్నాను నేను. కాస్సేపటికి 'నాకొక ఉత్తరం ఒచ్చిందే!' అని చాలాసేపు తటపటాయించి ఉత్తరం చూడమని నాకిచ్చింది. అది ఇలా ఉంది.
'మై డియర్! నేను హైదరాబాదుకు వచ్చాను. మనం ఎక్కడో ఒక దగ్గర కలుసుకుని మాట్లాడుకోవాలి కదా! నువ్వు పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జూ పార్క్ దగ్గరికి వచ్చే ఆదివారం మూడింటికి వస్తే మాట్లాడుకోవచ్చు. నువ్వు మీ ఇంటికి ఏవైనా పంపించాలంటే అక్కడికి తీసుకొస్తే నేను తీసుకపోయి ఇవ్వగలను. నీ ఫోటో చాలా బాగుంది. నువ్వు నవ్వుతుంటే శానా అందంగా వున్నావు. ఇంకా ఎన్నో మాట్లాడేవి వున్నాయి. మ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఏహె! నేనెందుకిస్త? వఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కగద! ఇది వేరే ఫొటోనా' అని కూడా అడిగాను. 'ఏమో! నా ఫోటో ఎట్ల పొయ్యిందో గూడ తెలుస్త లేదు' అంది.
'మరేం జేస్తవు ఇప్పుడు? పబ్లిక్ గార్డెన్‌కు పోతవా?' అన్నాను. 'కాదే! నాకస్సలు ఏం జెయ్యాల్నో అర్థమయిత లేదు. మనిద్దరం పొయ్యి గాయినకు జెప్దామా! గిట్ల లెటర్లు రాయొద్దని! మా ఇంట్ల తెలిస్తే తిడ్తరని!"గా దానికి అక్కడిదాంకా పొయ్యి చెప్పుడు ఎందుకు? పోకుంటె అయిపాయె! చూసి చూసి ఎళ్లిపోతడు"కాదే, అడ్రెస్సు పట్టుకోని ఇంటికొస్తె ఎట్ల? మా మామయ్య, అత్తయ్య, అందరుంటరు. నాకు భయమైతుందే!' 'ఒస్తే చెప్పొచ్చు.. ఇట్ల ఇంటికి రావొద్దని, లేకపోతె మీ మామయ్య తోనే చెప్పియ్యొచ్చు"అంతేనంటవా.? ఏమోనే.. నీకున్నంత ధైర్యం నాకు లేదు.' 'సరే గాని, నువ్వేమనుకుంటున్నవు?' అన్నాను. 'నీకు ఇష్టమేనా? ఇంట్రెస్టుందా?టే మటుకు నాన అడుగడా!మళ్ల ఊరికి పోయినపుడు చెబ్దాం' అన్నాను. వెంకటేశ్వర్లు ఎందుకు సరళక్క విషయంలో ఇంత చొరవ చేశాడో, ఒక్క ఉత్తరానికే తను ఎందుకు ఇంత భయపడుతోందో అర్థం కాలేదు నాకు. 'అహ.. అట్ల గాదులే! నా పేరు బయిటికి రావొద్దని!' అన్నది. మన తప్పే లేనప్పుడు భయపడ్డం ఎందుకు అనిపించింది. అయినా మా నాన్న అతన్ని పిలిచి 'అట్లా ఉత్తరాలు రాయొద్దు, తప్పు' అని చెబుతాడు, అంతే! అనుకున్నాను. కానీ, ఆ విఅంత చిన్నగా పోలేదని తరువాత తెలిసింది.

# కథ విందువా.. నా కథ విందువా



ఓ సంక్రాంతి సెలవుల్లో అక్కా, నేనూ మాత్రమే కాదు, పెండ్యాల నుండి ఇంద్రాణి కూడా వచ్చింది. వాళ్లిద్దరూ రోజూ కాలేజీలో కలుస్తూనే ఉంటారు గానీ, నేను మళ్లీ ఎండాకాలం సెలవుల దాకా కలవను కదా! అని వచ్చి ఓ పదిరోజులుంది.నేను తనను ఎప్పుడూ 'అక్కా' అని పిలవలేదు. అక్క 'ఇందూ' అంటే నేను ' ఇంద్రాణీ' అని పిలిచేదాన్ని. మేము చాలా స్నేహంగా ఉండేవాళ్లం. ముచ్చట్లు, నవ్వులు, ఆటలు, అల్లరి... చెప్పలేనంత హడావుడిగా వుండేది. ఓ రోజు హై స్కూల్లో వాళ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు మా ఇంటికి వచ్చాడు. మా ఇంటికి ఏ మగపిల్లలు వచ్చినా నాన్న ఎలాంటి అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం చేయడం గానీ, గూఢచారి పనులు చేయడం గానీ జరిగేది కాదు. అమ్మ కూడా వాళ్లు వెళ్లిపోయినాక మాత్రమే విషయమేమిటి అని తెలుసుకునేది.ఇంతకూ వెంకటేశ్వర్లు ఓ కథ రాసి పట్టుకొచ్చాడు. వస్తూనే 'సంధ్యారాణీ! నేనొక కథ రాసిన! ఒకసారి చదివి కొంచెం ఫెయిర్ చేసి పెడుతవా?' అని అడిగాడు. ఇంద్రాణిని చూసి 'ఓ, నువ్వు గూడ ఇక్కడ్నే ఉన్నవా? ఇద్దరిట్ల ఎవరన్న రాసి పెట్టుండి' అన్నాడు. వెంకటేశ్వర్లు క్లెవర్ స్టూడెంట్. నాకు వెంటనే ఆ కథేమిటో చదవాలనిపించింది. కానీ, అతను నన్నూ, నా కథలు చదివే నైపుణ్యాన్నీ ఏ మాత్రం గుర్తించకుండా నన్నొక బచ్చా ( బచ్చీ అనాలేమో కదా!) లాగా చూసి ఏ మాత్రం లెక్కజేయకపోవడం నాకు నచ్చలేదు. ఇంద్రాణి అప్పటికే కథ చదవడం మొదలు పెట్టింది కూడా. 'ఏడ జైన్ అయినవ్?' అని నా శ్రేయోభిలాషిలా నన్ను అడిగాడు వెంకటేశ్వర్లు. 'హైదరాబాద్'అని నేను చెప్పాను. 'హైద్రాబాదుల ఏడ?' అన్నాడు. 'రెడ్డి కాలేజ్' చెప్పాను.'అంటే కో ఎడ్డా?' అని చాలా కంగారుపడ్డాడు. 'కాదు, విమెన్స్ కాలేజీ' అన్న! 'గదే చూస్తాన, రెడ్డి కాలేజి అంటే గరల్స్‌ది అనిపిస్తలేదు. మీ అక్కను ఉమెన్స్ కాలేజీల ఏసి నిన్ను గట్ల జేస్తరా అనుకుంటాన' అన్నాడు ఏదో ప్రమాదం తప్పిపోయినట్టుగా. 'అయిన సుత గంత దూరం ఎందుకు పోయినవ్?' అన్నాడు మళ్లీ. 'మరి హైద్రాబాదు గక్కడ్నే ఉన్నది, ఏం జేద్దాం?' అన్నాను నేను. 'గట్ల గాదు, మీ అక్క హన్మకొండ, నువ్వు హైద్రాబాదు ఉండేదానికంటే ఇద్దరు హన్మకొండల ఒక్క కాడ్నే ఇల్లు కిరాయికి తీస్కోని ఉండొచ్చు గద మంచిగ!' అని సలహా ఇచ్చాడు. 'మాకు వంట రాదు గద, ఎట్ల? అయినా మా అమ్మానాన్న గక్కడ్నే జాయిన్ జేసిన్రు ఏం జేస్తం?' అన్నాను నేను.ఈ లోగా ఇంద్రాణి కథ మొత్తం చదివాక అక్కకు ఇస్తే అక్క చదవడం మొదలుపెట్టింది. ఇంద్రాణి నా వైపు చూసింది ' ఇక చూస్కో!' అన్నట్టుగా. 'అవును గానీ, వెంకటేశ్వర్లూ.. నువ్వు కథలు గూడ రాస్తున్నావా?' అంటూ ప్రారంభించి 'అబ్బో, పెద్ద రచయితవు అయినాక మేం యాదికుంటమా? అప్పుడు నీ ఆటోగ్రాఫన్న ఇస్తవో లేదో! ఇప్పుడే తీసుకోవాలె!' అంటూంటే అతను మెలికలు తిరిగిపోయాడు. 'ఇంతకూ నీకు కథలు ఉత్తమ పురుషల రాసుడు ఇష్టమా? ప్రథమ పురుషలనా? ఎట్లాటి కథలిష్టం? కామెడినా, ట్రాజెడీనా, లవ్‌స్టోరీలా?పౌరాణిక, చారిత్రక, సామాజిక కథలల్ల ఏవి ఎక్కువ రాయాల్ననుకుంటున్నవ్?' అంటూ ప్రశ్నల్తో చంపేసేసరికి వెంకటేశ్వర్లు ఊహించని ఈ ఎదురుదాడికి జవాబు చెప్పలేకపోయాడు. 'ఇంతకు ఇది కొత్త కథ తీరుగ లేదు, ఇది 'మంచి మనసులు' సిన్మా కథ గదా! కాకపోతె ఆ సిన్మాల నాగేశ్వర్ రావు తనకు పెండ్లయిందని సావిత్రికి అబద్ధం చెప్తడు, నీ కథల అదేం వుండదు. అండ్ల హీరో, హీరోయిన్ ప్రేమించుకుంటరు గానీ, పెండ్లి చేసుకోరు. నీ కథల జేసుకుంటరు. హీరో చదువుకోవడానికి సిటీకొచ్చి హీరోయిన్ ఇంట్ల ఉండుడు, వాండ్లు ప్రేమించుకునుడు అన్నీ సేమ్! అయినా గూడ గా పాత బ్లాక్ అండ్ వైట్ సిన్మా ఎందుకు? కొత్త కలర్ సిన్మాల తీరుగ ఏదన్న ట్రై జెయ్యకపోయినవా?' అని అంటుంటే వెంకటేశ్వర్లు దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.ఆలోగా అక్క కూడా కథ చదివేసింది. 'ఇగో వెంకటేశ్వర్లూ! నీ రైటింగ్ బాగుంటది. నా రైటింగ్ అంత గొప్పగ వుండదని నీకు తెలుసు. మరి నువ్వు రాసిన కథ నేను ఫెయిర్ చేసుడేంది చెప్పు! దానికన్న 'నేనొక కథ రాసిన, చదివి ఎట్లున్నదో చెప్పు'మంటే చెప్పుతం గద! గీ ఫేర్ జేసుడు, గిదంత ఏంది? అయినా గూడ కాపీకథ కాకుండ కొత్త కథ ఏదన్న రాయి, చదివి చెప్పుతం' అన్నది. 'అది గాక నీ కథల లాజిక్ గూడ మిస్ అయ్యింది' అని అక్క అనగానే వెంకటేశ్వర్లు రోషంగా 'కథలల్ల లాజిక్ ఏముంటది? కథంటేనే ఊహించి పుట్టిచ్చుడు గద!' అన్నాడు.'అవునుగానీ, నీ కథల హీరో, హీరోయిన్ ఒక్కూరోళ్ళే! హీరోయిన్ చదువు కొరకు సిటీకి పోతె హీరో కూడా చదువుకునేటందుకు అదే సిటీకి పొయ్యి ఇల్లు కోసం ఎతుక్కుంటు హీరోయిన్ తండ్రిని కలిసి ఆయన చెప్పంగనే వీళ్లింట్ల అవుట్ హౌస్‌ల వుంటడు. హీరో, హీరోయిన్ తరువాత ప్రేమించుకుంటరు! అది నవ్?' అని నా శ్రేయోభిలాషిలా నన్ను అడిగాడు వెంకటేశ్వర్లు. 'హైదరాబాద్'అని నేను చెప్పాను. 'హైద్రాబాదుల ఏడ?' అన్నాడు. 'రెడ్డి కాలేజ్' చెప్పాను.'అంటే కో ఎడ్డా?' అని చాలా కంగారుపడ్డాడు. 'కాదు, విమెన్స్ కాలేజీ' అన్న! 'గదే చూస్తాన, రెడ్డి కాలేజి అంటే గరల్స్‌ది అనిపిస్తలేదు. మీ అక్కను ఉమెన్స్ కాలేజీల ఏసి నిన్ను గట్ల జేస్తరా అనుకుంటాన' అన్నాడు ఏదో ప్రమాదం తప్పిపోయినట్టుగా. 'అయిన సుత గంత దూరం ఎందుకు పోయినవ్?' అన్నాడు మళ్లీ. 'మరి హైద్రాబాదు గక్కడ్నే ఉన్నది, ఏం జేద్దాం?' అన్నాను నేను. 'గట్ల గాదు, మీ అక్క హన్మకొండ, నువ్వు హైద్రాబాదు ఉండేదానికంటే ఇద్దరు హన్మకొండల ఒక్క కాడ్నే ఇల్లు కిరాయికి తీస్కోని ఉండొచ్చు గద మంచిగ!' అని సలహా ఇచ్చాడు. 'మాకు వంట రాదు గద, ఎట్ల? అయినా మా అమ్మానాన్న గక్కడ్నే జాయిన్ జేసిన్రు ఏం జేస్తం?' అన్నాను నేను.ఈ లోగా ఇంద్రాణి కథ మొత్తం చదివాక అక్కకు ఇస్తే అక్క చదవడం మొదలుపెట్టింది. ఇంద్రాణి నా వైపు చూసింది ' ఇక చూస్కో!' అన్నట్టుగా. 'అవును గానీ, వెంకటేశ్వర్లూ.. నువ్వు కథలు గూడ రాస్తున్నావా?' అంటూ ప్రారంభించి 'అబ్బో, పెద్ద రచయితవు అయినాక మేం యాదికుంటమా? అప్పుడు నీ ఆటోగ్రాఫన్న ఇస్తవో లేదో! ఇప్పుడే తీసుకోవాలె!' అంటూంటే అతను మెలికలు తిరిగిపోయాడు. 'ఇంతకూ నీకు కథలు ఉత్తమ పురుషల రాసుడు ఇష్టమా? ప్రథమ పురుషలనా? ఎట్లాటి కథలిష్టం? కామెడినా, ట్రాజెడీనా, లవ్‌స్టోరీలా?పౌరాణిక, చారిత్రక, సామాజిక కథలల్ల ఏవి ఎక్కువ రాయాల్ననుకుంటున్నవ్?' అంటూ ప్రశ్నల్తో చంపేసేసరికి వెంకటేశ్వర్లు ఊహించని ఈ ఎదురుదాడికి జవాబు చెప్పలేకపోయాడు. 'ఇంతకు ఇది కొత్త కథ తీరుగ లేదు, ఇది 'మంచి మనసులు' సిన్మా కథ గదా! కాకపోతె ఆ సిన్మాల నాగేశ్వర్ రావు తనకు పెండ్లయిందని సావిత్రికి అబద్ధం చెప్తడు, నీ కథల అదేం వుండదు. అండ్ల హీరో, హీరోయిన్ ప్రేమించుకుంటరు గానీ, పెండ్లి చేసుకోరు. నీ కథల జేసుకుంటరు. హీరో చదువుకోవడానికి సిటీకొచ్చి హీరోయిన్ ఇంట్ల ఉండుడు, వాండ్లు ప్రేమించుకునుడు అన్నీ సేమ్! అయినా గూడ గా పాత బ్లాక్ అండ్ వైట్ సిన్మా ఎందుకు? కొత్త కలర్ సిన్మాల తీరుగ ఏదన్న ట్రై జెయ్యకపోయినవా?' అని అంటుంటే వెంకటేశ్వర్లు దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.ఆలోగా అక్క కూడా కథ చదివేసింది. 'ఇగో వెంకటేశ్వర్లూ! నీ రైటింగ్ బాగుంటది. నా రైటింగ్ అంత గొప్పగ వుండదని నీకు తెలుసు. మరి నువ్వు రాసిన కథ నేను ఫెయిర్ చేసుడేంది చెప్పు! దానికన్న 'నేనొక కథ రాసిన, చదివి ఎట్లున్నదో చెప్పు'మంటే చెప్పుతం గద! గీ ఫేర్ జేసుడు, గిదంత ఏంది? అయినా గూడ వేరే సంగతి గానీ, మరి ఒక్కూరోళ్లు అయినపుడు మొదలు చూసినపుడు వాళ్ల నాన్నకు తెలువకుంటే మానే గాని, హీరోయిన్ ఆ హీరోను గుర్తుపట్టదా?!దాన్నే లాజిక్ లేకపోవుడు అంటరు' అని వివరించింది అక్క.'అయితె ఇది చిరంజీవులు, మంచి మనసులు మిక్సింగ్ అన్నట్టు. లేకపోతె ఫస్ట్ సగం ఓన్ కథ కావొచ్చు. అంతేనా?' అన్నది ఇంద్రాణి. అంత డైరెక్ట్ గా అటాక్ చేసేసరికి తట్టుకోలేక ఆ కథ రాసిన పేపర్లు అడిగి తీసుకుని వెంకటేశ్వర్లు ఒకటే పరుగు ! అయితే వారం రోజులకే మేము ఊహించని ఒక సంఘటన జరిగింది.

# బిఆర్ఎస్ నాయకులకు పచ్చకామెర్లు వచ్చాయి

(జనగామ మే 2 తెహల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)

జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి క్యాంప్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ మొన్న జరిగిన మున్సిపల్ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పెట్టిన ప్రెస్ మీట్ చూస్తుంటే 'పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది' అన్నట్టుంది వారి తీరు. ముఖ్యంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడిన మాటలు విడ్డూరంగా ఉన్నాయి.

గత పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు జనగాం పట్టణాన్ని ఏ మేరకు అభివృద్ధి చేశారో బిఆర్ఎస్ నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. మున్సిపాలిటీని అప్పుల కుప్పగా మార్చి, అభివృద్ధిని కుంటుపడేలా చేసిన చరిత్ర మీది. పదేళ్లు మీరు అధికారంలో ఉండి చేయలేని పనులను, ఇప్పుడు మేము చేస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారు. 10 సంవత్సరాలు కుర్చీ అనుభవించిన వీళ్లు ఎంతసేపు సభలో కుర్చీ గొడవ తప్ప ప్రజా సమస్యలపై చర్చిద్దాం అనే ఆలోచన లేదు అధికారం కోల్పోయిన మూడు నెలల్లోనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కసుతో... అధికారిక కార్యక్రమాలను అడ్డుకోవడం, పోడియం ఎక్కి రచ్చ చేయడం ప్రజలందరూ గమనిస్తున్నారు.

పదవి పోయిన బాధ తప్ప, పట్టణ అభివృద్ధిపై మీకు కించిత్ ప్రేమ కూడా లేదని మీ ప్రవర్తన చూస్తుంటే అర్థమవుతోంది.

'వార్డుకి 5 లక్షల రూపాయలు కేటాయించడం గ్రేట్, నేను దీన్ని అప్రిషియేట్ చేస్తున్నాను' అని మీరే ఒప్పుకున్నారు. మరి అభివృద్ధి జరుగుతుందని మీ నోటితో మీరే ఒప్పుకున్నప్పుడు, మళ్ళీ కౌన్సిల్ సమావేశానికి ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారు? ఇది మీ ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? కావాలని గొడవ చేసి సభను వాయిదా వేసేలా చేసింది మీరు కాదా? ప్రజలకు ఉపయోగపడే పనులు జరగకుండా అడ్డుకోవడమేనా మీకు తెలిసిన అవగాహన?జనగాం పట్టణ ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. మా ప్రభుత్వం, మేము పట్టణ ప్రక్షాళన చేస్తుంటే మీరు అడ్డం పడితే... రేపు వార్డుల్లో తిరిగేటప్పుడు ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు. ఇప్పటికైనా రాజకీయ కక్షలు పక్కన పెట్టి అభివృద్ధికి సహకరించండి, లేదంటే మీ అక్కసు ప్రజల ముందు మరింత పలచన అవుతుంది.

నిజమైన అభివృద్ధి అంటే ఏంటో రాబోయే రోజుల్లో చూపిస్తాం. జనగాం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అన్న జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలామణి



జనగామ మున్సిపాలిటీలో ఇంటింటికి చెత్త సేకరణలో భాగంగా ప్రజల మీద ఒక్క రూపాయి కూడా భారం పడకుండా ఉండడానికి గాను 11 ఆటోలు కొనడానికి, 30 మంది సిబ్బందిని నియమించుకోవడానికి మేము మినిస్టర్ ని కలిసి కలెక్టర్ అనుమతిని పొందాము.

మీరు చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే, చట్ట ప్రకారం చర్య తీసుకోవల్సి వస్తుంది అని మీడియాకు తెలిపారు

# గోషామహల్‌లో ఉస్మానియా కొత్త హాస్పిటల్ భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, 2027లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.





అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, అన్ని రకాల సౌకర్యాలతో కొత్త ఉస్మానియా హాస్పిటల్ ఉండబోతున్నదని మంత్రి పేర్కొన్నారు. పేషెంట్లతో పాటు, ఉస్మానియాలో పనిచేసే సిబ్బంది, డాక్టర్లకు సౌకర్యవంతంగా ఉండేలా హాస్పిటల్ డిజైన్ చేయిస్తున్నామన్నారు. ఈ మేరకు ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో శనివారం సాయంత్రం జరిగిన ఉస్మానియా ఎంబీబీఎస్ విద్యార్థుల 175వ స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాతో కలిసి విద్యార్థులకు మంత్రి పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వీసీ, డాక్టర్ రమేశ్‌రెడ్డి, డీఎంఈ నరేంద్ర కుమార్, ఉస్మానియా ప్రిన్సిపల్ రాజారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టాలు అందుకుంటున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల బాధను పంచుకుని, వారికి ఉపశమనం కలిగించే పవిత్రమైన వృత్తిలోకి అడుగు పెడుతున్నారని విద్యార్థులకు గుర్తు చేశారు. పేషెంట్లతో మానవత్వంతో వ్యవహరించాలని, ధనార్జనే ధ్యేయంగా ఉండకూడదన్నారు. డాక్టర్లకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. దశాబ్దాల ఉస్మానియా కొత్త హాస్పిటల్ కలను తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని మంత్రి గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరికల్లా గోషామహల్‌లో కొత్త ఉస్మానియాను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉస్మానియా హాస్పిటల్ రోజూ వేలాది మంది రోగులకు సేవలందిస్తోందని, ఇటీవల 18 నెలల చిన్నారికి విజయవంతంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ నిర్వహించడం ఉస్మానియా వైద్యుల నైపుణ్యానికి నిదర్శనమన్నారు. కొత్త భవనం అందుబాటులోకి రాగానే అత్యాధునిక వైద్య సదుపాయాలు, సూపర్ స్పెషాలిటీ సేవలు, అత్యవసర చికిత్సలు మరింత విస్తృతంగా అందించగలమని మంత్రి పేర్కొన్నారు. వైద్య విద్యను బలోపేతం చేసే దిశగా విద్యార్థుల కోసం గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో అత్యాధునిక వసతులతో హాస్టల్ భవనాల నిర్మాణం కూడా చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, నూతన ఉస్మానియా ఆస్పత్రి రాష్ట్ర వైద్య రంగంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు

# అనర్హులను గుర్తించండి...ఏరివేద్దాం..!.

**- అక్రిడిటేషన్ల'లో అవకతవకలపై టీడబ్ల్యూజేఎఫ్ ఫిర్యాదు పై మంత్రి పొంగులేటి స్పందన**

**- అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు**

**- పెద్దపత్రికలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం..**

ఖమ్మం, మే 2 :

ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ల కేటాయింపులో పారదర్శకత లోపిస్తుందని, అనర్హులకు అక్రిడిటేషన్ల జారీకి కొందరు పైరవీకారులు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ చేసిన ఫిర్యాదు పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో అక్రిడిటేషన్ లు ఇవ్వటానికి వీల్లేదని, అనర్హుల జాబితాను తనకి ఇవ్వమని సూచించారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ కొంతమంది వివరాలు అందజేసింది. మంత్రి ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు శనివారం పొంగులేటి ని కలిశారు. అక్రిడిటేషన్ల ఎంపికలో పారదర్శకత లోపించిందని, ఎంపిక ప్రక్రియ సజావుగా సాగేలా చూడాల్సిన అక్రిడిటేషన్ ల కమిటీలో కొందరు తమకు అనుకూలమైన అనర్హులకు అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ బృందం మంత్రి దృష్టికి తీసుకువచ్చింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియను అబాసపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. అనర్హులు (నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ లు) అనేక మంది వివిధ పత్రికలు, వివిధ మీడియా సంస్థల యాజమాన్యాలకు డబ్బులు ముట్టజెప్పి అక్రమ మార్గంలో అక్రిడిటేషన్ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియ క్రమ పద్ధతిలో కొనసాగలేదని, ముందుగా పెద్ద పత్రికలు, ఆ తర్వాత మీడియం, చిన్న పత్రికలు, ఇండిపెండెంట్ జర్నలిస్టులు ఈ ఆర్డర్ లో ఎంపిక జరగాల్సి ఉండగా, దీనికి విరుద్ధంగా చేశారని పేర్కొంది. పెద్ద పత్రికల విషయంలో సంబంధం లేని సర్టిఫికెట్లను జొప్పించి సర్క్యులేషన్ పేరుతో రక రకాల కొర్రిలు పెడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చింది. అక్రిడిటేషన్ ల



ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా.. సజావుగా సాగేలా చూడాలని కోరింది. అలాగే ఏ అర్హుడికి అన్యాయం జరగకుండా, అనర్హులకు అక్రిడిటేషన్ ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. రాజ్యసభ సభ్యుడి పి.ఆర్.ఓ, మంత్రుల ఫోటో గ్రాఫర్లు, మంత్రుల పి.ఆర్.ఓ లు, ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు, పత్రికల బి.ఎం, జి.ఎం. ఆర్.ఎం ల బంధువులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టుల భార్యలు పిల్లలు, ఆటో డ్రైవర్లు, పాన్ షాపుల నిర్వాహకులు, అనధికారిక చిట్టీలు, వడ్డీ వ్యాపారాలు నడిపేవారికి కార్డులు జారీ కాకుండా చూడాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఏ ఒక్క అనర్హుడికీ కార్డు జారీ కాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు తురగ ఆర్ మూర్తి, అక్రిడిటేషన్ కమిటీ మెంబర్స్ మధులత, అర్షద్, జిల్లా నాయకులు జానీపాష, కొరకొప్పుల రాంబాబు, బాలకృష్ణ, శివారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
తెహల్కా
ప్రతి వార్త సంచలనం



# పార్టీ మారిన ఎంపీపై రెండు ఎఫ్ఐఆర్‌లు... అరెస్టుకు అవకాశంతో అజ్ఞాతంలోకి



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీని వీడి ఇటీవల బీజేపీలో చేరిన రాజ్యసభ ఎంపీ సందీప్ పాఠక్ పై పంజాబ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నాన్ బెయిలబుల్ వారెంట్ కింద ఈ కేసులు నమోదయ్యాయని తెలుస్తోంది. పంజాబ్ పోలీసులు ఆయన ఇంటి వద్ద భద్రతను కట్టుదిట్ట చేయడంతో ఆయనను ఏ క్షణంలోనే అరెస్టు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. రహస్య ప్రదేశంలోకి...మరోవైపు, శనివారం ఉదయం సందీప్ పాఠక్ ఢిల్లీలోని తన అధికార నివాసం వెనుక వైపు నుంచి కారులో ఎక్కి డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమంలో వైరల్ అవుతున్నాయి. ఆయన తన ఫోన్ స్విచ్ఆఫ్ చేశారని, రహస్యప్రదేశానికి వెళ్లారని అంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ లీగల్ సెల్ ఆయనను ఆదుకునేందుకు రంగంలోకి దిగినట్టు చెబుతున్నారు. ఏప్రిల్ 24న రాఘవ్ చద్దాతో పాటు పార్టీని వీడిన ఏడుగురు ఎంపీలలో సందీప్ పాఠక్ ఉన్నారు. ఈ పరిణామం జరిగిన కొద్ది రోజులకే ఆయనపై కేసులు నమోదు కావడం సంచలనమవుతోంది. కాగా, తమ పార్టీని వీడిని ఏడుగురు ఎంపీలు బీజేపీలో విలీనం కావాడం చట్టవిరుద్ధమని, ఈ విష యాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు దృష్టికి ఈనెల 5న తీసుకు వెళ్తానని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తెలిపారు. ఆప్ ఎంపీల ఉద్వాసనతో పంజాబ్ అసెంబ్లీలో స్వయంగా భగవంత్ మాన్ ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానం గెలిచింది. ఆమ్ ఆద్మీ పార్టీకి ఉన్న సపోర్ట్ చెక్కుచెదర లేదని, 2027లో ఇంతకంటే పెద్ద ప్రజాతీర్పును సాధిస్తామని సీఎం ధీమా వ్యక్తం చేసారు. పంజాబ్ అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి 94 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, కాంగ్రెస్‌కు 16, బీఎస్పీకి ఒక ఎమ్మెల్యే, సాద్‌కు ముగ్గురు, బీజేపీకి ఇద్దరు ఎమ్మెల్యేల బలం ఉంది. ఒక ఇండిపెండెంట్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోరం.. ఐఈడీ పేలి ముగ్గురు జవాన్లు మృతి..



**ఛత్తీస్‌గఢ్:** కాంకేర్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించింది. ఐఈడీ పేలుడు ధాటికి ముగ్గురు జవాన్లు మృతిచెందగా.. మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. మావోయిస్టులు అమర్చిన మందుపాతర తొలగిస్తుండగా ప్రమాదవశాత్తూ పేలింది. నారాయణ్‌పూర్ జిల్లాకు ఆనుకుని ఉన్న ఛోటేబేతియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఛత్తీస్‌గఢ్‌ని మార్చి 31న సాయుధ మావోయిస్టులు లేని రాష్ట్రంగా ప్రకటించారు. అయితే, గతంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలను గుర్తించి నిర్వీర్యం చేసేందుకు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్(డీఆర్జీ) బృందం మైన్ల తొలగింపు ఆపరేషన్ చేస్తోంది. ఈరోజు (శనివారం) మైన్ల తొలగింపు చేస్తుండగా ప్రమాదవశాత్తూ ఐఈడీ పేలింది. దీంతో నలుగురు డీఆర్జీ జవాన్లు తీవ్రంగా గాయపడగా.. వారిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని బస్తర్ ఐజీ పి.సుందర్ రాజ్ తెలిపారు. మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయని, చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.

# సుప్రీంకోర్టులో టీఎంసీకి ఎదురుదెబ్బ..



**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల (గ్రూఖ) ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహ, జయమాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారించింది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులపై విశ్వాసం ఉంచాలని సూచించింది. పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఈసీ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారని వివరించింది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని పేర్కొంది.

# వారి మరణాలకు కారణం పుచ్చకాయ కాదు.. వెలుగులోకి సంచలన విషయాలు..



**ముంబై:** ముంబైకి చెందిన అబ్దుల్లా దొకాడియా కుటుంబం చనిపోవడానికి పచ్చకాయకు సంబంధం లేదని తేలింది. విషం కారణంగా వారు చని పోయినట్లు ఫోరెన్సిక్ టెస్టుల్లో బయటపడింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. మృతుల బ్రెయిన్, గుండె, పేగులు ఆకుపచ్చగా మారిపోయాయి. లక్షణాలు, అంతర్గత ఫలితా లను ఆధారంగా చేసుకుని ఇది ఫుడ్ పాయిజన్ అవ్వడానికి ఆస్కారం లేదని ఫోరె న్సిక్ వైద్యులు భావిస్తున్నారు. అబ్దుల్లా దొకాడియా శరీరంలో.. శక్తివంతమైన పెయిన్ కిల్లర్ 'మార్ఫిన్' ఉన్నట్లు తేలింది. మార్ఫిన్ ఓవర్ ది కౌంటర్ మెడిసిన్ కాదు. దీన్ని కొనాలంటే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్ప నిసరి. మార్ఫిన్ విషయంలో ఫోరెన్సిక్ నిపుణులు, దర్యాప్తు అధికారులను అనేక సందేహాలు, అనుమానాలు వెంటాడుతున్నాయి. అబ్దుల్లా ట్రీట్‌మెంట్‌లో భాగంగా మార్ఫిన్ తీసుకుంటున్నాడా లేదా పొరపాటున ఆ డ్రగ్ తీసుకున్నాడా లేదా ఎవరైనా ఆ డ్రగ్ అతడికి ఇచ్చారా? అన్న కోణాల్లో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మరణాలకు పుచ్చకాయకు నేరుగా ఎలాంటి సంబంధం లేదని 'ది స్టేట్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్' అధికారులు స్పష్టం చేశారు. వారి మరణానికి కారణం ఏంటో శాస్త్రీయంగా నిర్ధారణ అయిన తర్వాతే తుది నిర్ణయానికి రావడం జరుగుతుందని తెలిపారు. ఇంతకీ ఏం జరిగిందంటే..ముంబైలోని పైధోనీ ఏరియాకు చెందిన 40 ఏళ్ల అబ్దుల్లా దొకాడియా, అతడి భార్య నస్రీన్, కూతుళ్లు 16 ఏళ్ల అయేషా, 13 ఏళ్ల జైనాబ్‌లు 25వ తేదీ రాత్రి బిర్యానీ తిన్నారు. బిర్యానీ తిన్న గంట తర్వాత పుచ్చకాయ తిని పడుకున్నారు. కొంతసేపటికే నలుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, తల నొప్పి, కడుపునొప్పి మొదలయ్యాయి. మరుసటి రోజు ఉదయానికి అయేషా, జైనాబ్ చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు.

# నేతల్లో అప్పుల టెన్షన్! గెలవకపోతే మా పరిస్థితి ఏంటి



**తమిళనాడు:** తమిళనాడు రాజకీయాల్లోకి 'దళపతి' విజయ్ అరంగేట్రం ఒక సంచలనమైతే, ఆయన నమ్మి న బంటులైన అభ్యర్థుల ప్రస్తుత పరిస్థితి ఇప్పు డు తికమకగా ఉంది. 'తమిళగ వెట్రి కజగం' జెండా పట్టుకుని ఎన్నికల బరిలోకి దిగిన అభ్య ర్థులు ఇప్పుడు ఫలితాల కంటే ముందు.. తా ము చేసిన అప్పుల లెక్కలు చూసుకుని వణికిపోతున్నారు. గెలిస్తే గట్టెక్కుతామన్న ధీమా ఒకవైపు, ఒకవేళ ఫలితం తేడా కొడితే జీవితం ఏమ వుతుందన్న భయం మరోవైపు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దశాబ్దాల చరిత్ర ఉన్న ద్రవిడ పార్టీల వద్ద ఉన్నంత భారీ ఎన్నికల నిధి టీవీకే వద్ద లేకపోవడం అభ్యర్థులకు శాపంగా మారింది. పార్టీ అధిష్ఠానం కొంత మేర అండగా నిలిచినప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రచారం కోసం అభ్యర్థులు తమ సొంత ఆస్తులనే పణంగా పెట్టాల్సి వచ్చింది. చాలామంది అభ్య ర్థులు తమ కుటుంబ సభ్యుల బంగారు ఆభర ణాలను తాకట్టు పెట్టి 'గోల్డ్ లోన్'లు తీసుకోగా, మరికొందరు భారీ వడ్డీలకు వ్యక్తిగత రుణాలు తీసుకున్నారు. ప్రచార రథాలు, కార్యకర్తల భోజనాలు, సోషల్ మీడియా అడ్వర్టైజ్మెంట్లకు చేసిన ఖర్చు ఇప్పుడు వారి పాలిట కొండలా కనిపిస్తోంది. ఫలితాల ముందే మొదలైన ఈఎంఐ భయం..“విజయ్ కోసం సర్వస్వం కోల్పోయాం.. ఇప్పుడు వడ్డీ కట్టడానికి కూడా దారి లేదు” అంటూ కొందరు అభ్యర్థులు తమ సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి నేపథ్యం నుండి వచ్చిన జిల్లా స్థాయి నాయకులు ఇప్పుడు నెలా నెలా కట్టాల్సిన (వాయిదాల) భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఎన్నికల ఫలితాలపై వస్తున్న కొన్ని ప్రతికూల అంచనాలు వీరిని మరింత ఆందోళనలోకి నెట్టేస్తున్నాయి. గెలిస్తే అధికారం అండతో సర్దుకోవచ్చు కానీ, ఓడిపోతే ఈ అప్పుల ఊబి నుండి ఎలా బయటపడాలన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ క్లిష్ట సమయంలో అభ్యర్థులందరి చూపు ఇప్పుడు తమ నాయకుడు విజయ్ వైపే ఉంది.

# అస్సాంలో హోటల్ పాలిటిక్స్ సంకేతాలు.. రంగంలోకి కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ మేకర్ డీకే



**గువాహటి:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 4న వెలువడనుండటంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు పార్టీ ట్రబుల్ షూటర్‌గా పేరున్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రంగంలోకి దింపింది. ఆయనతో పాటు, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ ఎన్నికల కౌంటింగ్‌కు ముందే పార్టీ అభ్యర్థులను కలుసుకునేందుకు అసోం చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు ఫిరాయింపుల బారిన పడకుండా వారిని కాపాడుకునేందుకు ఇక్కడకు వచ్చినట్టు గువాహటిలో శనివారంనాడు మీడియాతో మాట్లాడుతూ డీకే చెప్పారు.

'మా ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఇక్కడకు వచ్చాను. ఎమ్మెల్యేలకు మార్గదర్శకం చేసి పార్టీకి వెన్నుదన్నుగా ఉంటాను. ఎమ్మెల్యేలను కాపాడుకుంటాం' అని డీకే శివకుమార్ చెప్పారు. ఫిరాయింపుల నుంచి పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు 'హోటల్ పాలిటిక్స్' నడపడంలో డీకే సమర్థుడనే పేరుంది. 'ఇండియా' కూటమిదే ప్రభుత్వంఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నా, లేకున్నా వాటిని తాను నమ్మనని, తన అంచనాలు తనకు ఉన్నాయని చెప్పారు. ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోనూ 'ఇండి యా' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని పార్టీ కార్యకర్తలు కూడా ధీమాగా ఉన్నారని చెప్పారు. పార్టీ నాయకులపైన, అస్సాం ఓటర్లపైనా తనకు నమ్మకం ఉందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అది సాకారం అవుతుందని చెప్పారు. కాగా, రాష్ట్ర నాయకత్వం, పార్టీ అభ్యర్థులతో తాను, డీకే శివకుమార్ ఈరోజు సమావేశమవుతున్నట్టు భూపేష్ బఘేల్ తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి కాపీ-పేస్ట్ వ్యవహారమని, ఎన్నడూ నిజం కావని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఏం చెప్పాయంటే..అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే వరుసగా మూడోసారి కూడా అధికారాన్ని నిలబెట్టుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. 126 సీట్లలో ఎన్డీయే 88 నుంచి 100 సీట్లు గెలుచుకుంటుందని, కాంగ్రెస్‌కు 24-36 సీట్లు వస్తాయని 'యాక్సిస్ మై ఇండియా' జోస్యం చెప్పింది. ఎన్డీయేకు 88-101 సీట్లు వస్తాయని, కాంగ్రెస్ 23-33 సీట్లు సాధిస్తుందని 'జేవీసీ' తెలిపింది. బీజేపీ కూటమి 85-95 సీట్లు, కాంగ్రెస్ 25-32 సీట్లు గెలుచుకుంటాయని మ్యాట్రిజ్ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. పీ-మార్క్ సైతం బీజేపీ కూటమి 82-94 సీట్లు గెలుచుకుంటుదని, కాంగ్రెస్‌కు 30-40 సీట్లు వస్తాయని చెప్పింది. ఆరు పార్టీల కూటమిగా కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేతో పోటీపడింది.

# భారత్ కు పాకిస్థాన్ గుడ్ న్యూస్.. సంక్షోభం వేళ భారీ ఉపశమనం..



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. ఇరాన్- అమెరికా యుద్ధం కారణంగా ఆ రెండు దేశాలతోపాటుగా ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చమురు వాణిజ్యానికి గుండెకాయగా ఉన్న హోర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన తరుణంలో అనేక దేశాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇందులో పేద, మధ్యతరగతి దేశాలతోపాటుగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఉన్నాయి. ఇక అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న పాకిస్థాన్ లో పశ్చిమాసియా ఉద్రిక్తతలతో అక్కడి పరిస్థితి మరింతగా దిగజారింది. ఆ దేశంలో ఇప్పుడు చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. అయితే హోర్మూజ్ జలసంధి నిలిపివేత కారణంగా పాకిస్థాన్ కు ఇరాన్ కు మధ్య చమురు రవాణాలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్ తో రోడ్డు మార్గం ద్వారా వాణిజ్యాన్ని ప్రారంభించింది పాకిస్థాన్.

హోర్మూజ్ దిగ్బంధనం నేపథ్యంలో ఇరాన్ తో రోడ్డు వాణిజ్య మార్గాలను పాకిస్థాన్ ప్రారంభించింది. ఈ మేరకు ఇరాన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా పాకిస్థాన్ కు ముడి చమురు చేరుకునే అవకాశం ఉంది. పాకిస్థాన్, ఇరాన్ మధ్య దాదాపు 900 కిలోమీటర్ల పొడవైన ఉమ్మడి సరిహద్దు ఉంది. క్వెట్టా నుంచి జాహెదాన్ మధ్య 732 కిలోమీటర్లు ఉంది. ఇది ఇరు దేశాల మధ్య ప్రధాన రోడ్డుమార్గం. అలాగే గ్వాదర్ నుంచి చాబహార్ 210 కిలోమీటర్లుగా ఉంది. ఇది తీర ప్రాంత రోడ్డు మార్గం. అలాగే తఫ్తాన్- మీర్జావే, గబ్ద్- రిమ్దాన్, మండ్- పిషిన్, చాద్గి- కుహక్ రోడ్డు మార్గాలు ఉన్నాయి.

ఇక హోర్మూజ్ జలసంధి దిగ్బంధనం, సముద్ర మార్గాల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశ ఇంధన భద్రతను కాపాడుకోవడం కోసం పాకిస్థాన్ ఈ ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాన్ని ఎంచుకుంది. అయితే పాకిస్థాన్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్ పై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు రవాణా మెరుగుపడితే అంతర్జాతీయ మార్కెట్ లో చమురు ధరలు స్థిరపడే అవకాశం ఉంది. చమురును భారీగా దిగుమతి చేసుకునే భారత్ కు ధరల స్థిరీకరణ కారణంగా భారత్ కు పరోక్షంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే భారత్ ఎప్పుడూ అంతర్జాతీయ నిబంధనలకు కచ్చితంగా పాటిస్తుంది. దీనివల్ల ఇరాన్ నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం కష్టతరంగా మారింది. ప్రస్తుతం భారత్ వద్ద వ్యూహాత్మక చమురు నిల్వలు 64 శాతం మాత్రమే నిండి ఉన్నట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్రం స్పష్టంచేసింది. మొత్తం 5.33 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి గాను ప్రస్తుతం భారత్ వద్ద 3.37 మిలియన్ మెట్రిక్ టన్నుల
చమురు నిల్వ ఉన్నట్లు పేర్కొంది.

# ఒకేసారి వడగాడ్పులు, తుఫానులు.. ఏపీలో మాత్రం మంటలు



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా విభిన్న రూపాలను సంతరించుకుంది. భారత వాతా వరణ శాఖ మే 3వ తేదీ ఆదివారం నాడు దేశంలోని వివిధ ప్రాంతాలకు విరుద్ధమైన హెచ్చరికలు జారీ చేసింది. ఒకవైపు భానుడి భగభగలతో వడగాడ్పులు వీస్తుంటే, మరోవైపు భారీ వర్షాలు, వడగండ్ల వానలు కురిసే అవ కాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అసాధారణ మార్పులు ప్రజలను విస్మ యానికి గురి చేస్తున్నాయి. ఎక్కడ భారీ వర్షాలు? ఎక్కడ వడగాడ్పులు?×వీణ నివేదిక ప్రకారం, ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘా లయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలతో పాటు పశ్చిమ బెంగాల్, సిక్కింలలో “భారీ నుండి అతి భారీ వర్షాలు” కురిసే అవ కాశం ఉంది. దక్షిణాదిలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలో కూడా తీవ్ర వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయి. ఇదే సమయంలో, జమ్మూ ఒ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వడగాడ్పులు వీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసవి వేడి, పశ్చిమ వాయుగుండాల మధ్య జరుగుతున్న పరస్పర చర్యే ఈ విపరీత వాతావరణానికి ప్రధాన కార ణం. మధ్యధరా ప్రాంతం నుండి వచ్చే ఈ వా యుగుండాలు దేశ ఉత్తర ప్రాంతాలకు తేమను మోసుకొస్తున్నాయి. ఈ తేమ ఇప్పటికే వేడెక్కిన భూ ఉపరితల వాయువును తాకినప్పుడు “తీవ్ర వాతావరణ అస్థిరత” ఏర్పడుతోంది. దీని ఫలితంగానే అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు పడుతున్నాయి. వాయుగుండాల ప్రభావం లేని ప్రాంతాల్లో మాత్రం ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌ను దాటి వడగాడ్పులు కొనసాగుతున్నాయి. పెరుగుతున్న ముప్పు.. నిపుణుల ఆందోళనభారతదేశం వంటి విస్తారమైన భౌగోళిక దేశంలో ఇటువంటి బహుళ వాతావరణ వ్యవస్థలు ఒకేసారి పనిచే యడం సహజమేనని నిపుణులు చెబుతున్నారు. అయితే, దీర్ఘకాలిక ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా ఇటువంటి విపరీత వాతావరణ పరిస్థితులు ఇప్పుడు మరింత తరచుగా సంభవి స్తున్నాయి. పెరుగుతున్న వేడి అటు వడగాడ్పులను, ఇటు స్వల్పకాలిక తీవ్ర వర్షపాతాన్ని రెండింటినీ తీవ్రతరం చేస్తోంది. ఫలితంగా దక్షిణాసియా అంతటా కలిగిస్తోంది.

# బెంగళూరులో కేంద్రంగా రిసార్ట్ పాలిటిక్స్: రంగంలో ట్రబుల్ షూటర్ డీకేశి



**బెంగళూరు :** ఇంకొక్కరోజే మిగిలివుంది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగ బోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదు చ్చేరిల్లో ఈ నెల 4న ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఏ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కూడా ఇదివరకే వెల్లడైన నేపథ్యంలో వీటిపైనే అందరి చూపూ నిలిచింది. ఎగ్జిట్ పోల్స్ నేపథ్యంలో ఆయా పార్టీలన్నీ కూడా వరుస సమావేశాలను నిర్వహి స్తోన్నాయి. ఈ పరిణామాల మధ్య కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ అస్సాం చేరుకున్నారు. గువాహటిలో ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించారు. తరుణ్ గొగొయ్ తో సమావేశం అయ్యారు. ఓట్ల లెక్కింపు నాడు చేపట్టాల్సిన చర్యల గురించి మాట్లాడారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డారు డీకే. ఓట్ల లెక్కింపునకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను ఇతరుల ప్రలోభాల నుండి రక్షించడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. అస్సాంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, తమ పార్టీ ఎమ్మెల్యేలపై ఇతరుల కన్ను పడిందని, వారిని రక్షించడానికి, దిశా నిర్దేశం చేయడానికి, ఇక్కడి పీసీసీకి సహాయ సహకారాలు అందించడానికి ఇక్కడికి వచ్చానని డీకే శివకుమార్ చెప్పారు. రాజకీయ సంక్షోభాల సమయంలో శాసనసభ్యులను ఫిరాయింపుల నుండి కాపాడటానికి రిసార్ట్ రాజకీయాలు నిర్వహించడంలో డీకే శివకుమార్ దిట్ట. ఈ విషయంలో ట్రబుల్ షూటర్ గా పేరుందాయనకు. బీజేపీ గానీ ఇతర పార్టీల ప్రలోభాల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఏకతాటిపై నడిపించగలనని ఈ సందర్భంగా డీకేశి ధీమా వ్యక్తం చేశారు. అస్సాంలో బీజేపీ సునాయాస విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలను కొట్టిపారేశారు. ఎగ్జిట్ పోల్స్ విశ్వసనీయతపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. తమకు అనుకూలంగా ఉన్నా, లేకపోయినా ఏ ఎగ్జిట్ చెప్పారు.

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం



# టీ20 వరల్డ్ కప్ కోసం మన శ్రీచరణికి బంపర్ ఆఫర్



మహిళల టీ ప్రపంచ కప్, ఇంగ్లాండ్ సిరీస్ కోసం భారత జట్టును ఖరారైంది. కొద్దిసేపటి కిందటే బీసీసీఐ జట్టును ప్రకటించింది. మొత్తం 15 మందితో కూడిన జట్టు ఇది. యాస్తికా భాటియా, రాధా యాదవ్ జట్టులోకి తిరిగొచ్చారు. గాయాల బారిన పడ్డ కాష్వీ గౌతమ్, అమన్‌జోత్ కౌర్‌లకు చోటు దక్కలేదు. వారు ఇంకా రికవరీ కావాల్సి ఉంది. ప్రస్తుతం బీసీసీఐ రిహాబిలిటేషన్ లో ఉన్నారు. టీ20 వరల్డ్ కప్ ఆరంభం అయ్యే నాటికి కోలుకునే అవకాశం లేకపోవడంతో వారి పేర్లను పరిశీలనలోకి తీసుకోలేదు సెలెక్టర్లు.బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఈ మధ్యాహ్నం సమావేశమైంది. ఇందులో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, హెడ్ కోచ్ అమోల్ మజుందార్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అమితా శర్మ, బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా పాల్గొన్నారు. అనంతరం జట్టును ప్రకటించారు. యాస్తికా భాటియా మోకాలి గాయంతో గత ఏడాది మహిళల ఐసీసీ వరల్డ్ కప్, ఈ సంవత్సరం విమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌లకు దూరం అయ్యారు. గత ఏడాది సెప్టెంబర్‌లో గాయపడిన ఆమె, విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఇప్పుడు జట్టులోకి తిరిగి వచ్చారు.

రాధా యాదవ్ దాదాపు ఏడాది తర్వాత టీ20 ఇంటర్నేషనల్స్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చారు. గత ఇంగ్లాండ్ పర్యటనలో చివరిసారిగా మ్యాచ్‌లు ఆడారామె. ఈ ఏడాది ప్రారంభంలో ఇండియా ఏ జట్టును విజయవంతంగా నడిపించారు. కాష్వీ గౌతమ్, అమన్‌జోత్ కౌర్ గాయాలతో తప్పుకోవడంతో, ఫాస్ట్ బౌలర్ నందిని శర్మకు భారత జట్టులో తొలిసారిగా చోటు దక్కింది. ఈ ఏడాది విమెన్స్ ప్రీమియర్ లీగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున హ్యాట్రిక్ సాధించిన మొదటి బౌలర్‌గా ఆమె రికార్డు సృష్టించారు.డీవై పాటిల్ స్టేడియంలో గుజరాత్ జెయింట్స్‌పై నందిని నాలుగు ఓవర్లల్లో 33 పరుగులు ఇచ్చి అయిదు వికెట్లు కూల్చారు. సీజన్ మొత్తం మీద 10 మ్యాచ్‌లలో 17 వికెట్లు పడగొట్టారు. 8.31 ఎకానమీ రేటును నమోదు చేశారు. దీంతో ఆమెకు టీ20 వరల్డ్ కప్ ఆడే అవకాశం లభించింది. శ్రీలంక సిరీస్‌తో అరంగేట్రం చేసిన కమలిని, వైష్ణవిలను కూడా పక్కనపెట్టారు. వైష్ణవి ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 స్క్వాడ్‌లో ఉన్నప్పటికీ, ఆడే అవకాశం లభించలేదు.భారత స్పిన్ దళం దీప్తి శర్మ, రాధా యాదవ్, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్‌లతో పటిష్టంగా ఉంది. షెఫాలీ వర్మ, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా పార్ట్‌టైమ్ స్పిన్ ఎంపికలుగా ఉన్నారు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఓపెనర్‌గా అనుష్క శర్మ అద్భుతమైన స్ట్రోక్ ప్లే రాణించిన నేపథ్యంలో ఆమెను కొనసాగించారు. కాష్వీ గౌతమ్ కుడి మోకాలి గాయం కారణంగా ప్రపంచ కప్‌కు దూరమైందని సెలక్టర్ అమితా శర్మ తెలిపారు. అమన్‌జోత్ కౌర్ దక్షిణాఫ్రికా పర్యటన నుండి గాయం కారణంగా తప్పుకొన్నారు.మహిళల టీ20 వరల్డ్ కప్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్ కోసం భారత జట్టులో.. హర్మన్‌ప్రీత్ కౌర్ (కేప్టెన్), స్మృతి మంధానా, షెఫాలీ వర్మ, రిచా ఘోష్, యాస్టికా భాటియా, నందిని శర్మ, క్రాంతి గౌడ్, రాధా యాదవ్, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్, శ్రేయాంక పాటిల్, శ్రీ చరణి, అరుంధతి రెడ్డి, అనుష్క శర్మ, దీప్తి శర్మ ఉన్నారు.ఇంగ్లాండ్‌తో లార్డ్స్ టెస్ట్ కోసం భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కేప్టెన్), స్మృతి మంధానా, షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, ప్రతీక రావల్, శ్రీ చరణి, యాస్టికా భాటియా, నందిని శర్మ, హర్లీన్ డియోల్, రేణుకా సింగ్ ఠాకూర్, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, స్నేహ్ రాహా ఎంపికయ్యారు.

బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,50,930 | 10gms |
| 22 kt | ₹ | 1,38,350 | 10gms |
| SILVER | ₹ | 2,70,100 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# సూర్యవంశీ మీదకు దూసుకెళ్లిన జేమీసన్‌కు డీమెరిట్ పాయింట్



ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ కైల్ జేమీసన్ కు.. ఐపీఎల్ వార్నింగ్ ఇచ్చింది. రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని ఔట్ చేసిన తర్వాత జేమీసన్ ఆవేశంతో ఊగిపోయాడు. బ్యాటర్ వద్దకు అరుచుకుంటూ మీదకు వెళ్లాడు. వైభవ్‌కు సెండాఫ్ ఇచ్చిన జేమీసన్ వైఖరిపై అభ్యం తరాలు వ్యక్తం అయ్యాయి. దీంతో అతనికి డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. శుక్రవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్ రెండో ఓవర్‌లోనే ఈ ఘటన చోటుచేసుకున్నది. జేమీసన్ ప్రవర్తన సరిగా లేదన్న ఉద్దేశంతో ఐపీఎల్ అతనికి ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. ఐపీఎల్ ప్రవ ర్తనా నియమావళిలోని లెవల్1 ఉల్లంఘన జరిగిందని పేర్కొన్నది. దాని ప్రకారం అతనికి వార్నింగ్ ఇచ్చారు. న్యూజిలాండ్ బౌలర్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ఉల్లంఘించాడు. అభ్యంతరకరమైన భాష, చర్యలు, సంకేతాలు ఇవ్వడాన్ని ఆర్టికల్ 2.5 కింద తప్పుపడుతారు. బ్యాటర్‌ను రెచ్చగొట్టే రీతిలో జేమీసన్ ప్రవర్తించినట్లు అభిప్రా యప డ్డారు. సూర్యవంశీని ఔట్ చేసిన తర్వాత తన దూ కుడు బహేవియర్‌తో జేమీసన్ అతని మీదకు వెళ్లాడు. ఇలాంటి చర్యలు అవతలి వ్యక్తిని రెచ్చగొట్టేలా చేస్తాయని ఐపీఎల్ పేర్కొన్నది. మ్యాచ్ రిఫరీ రాజీవ్ సేథ్ విధించిన శిక్షను జేమీసన్ ఆమోదించాడు. శుక్రవానం నాటి రాజస్థాన్‌పై ఢిల్లీ గెలిచింది.

# రివేంజ్ పోరులో రోహిత్ ధోనీ రీ ఎంట్రీ వేళ బిగ్ ట్విస్ట్

2026 కీలక దశకు చేరుకుంది. యువ కెరటాలు కొత్త రికార్డులు నెలకొల్పుతూ మజా అందిస్తున్నారు. ఈ సారి ఐపీఎల్ లో బ్యాటర్లు హీరోలుగా నిలుస్తున్నారు. ఎంత భారీ స్కోరు చేసినా ఛేదన సులభంగా మారిపోయింది. ఊహించని సంచలనాలతో మేటి జట్లుగా చెప్పుకునే ముంబాయి.. చెన్నై పాయింట్ల పట్టికలో వెనుకంజలో ఉన్నాయి. ముంబాయి పరిస్థితి మరీ ఘోరం గా ఉంది. ఈ రెండు జట్లకు దిగ్గజాలు ధోనీ.. రోహిత్ ఈ రోజు జరిగే మ్యాచ్ లో రీ ఎంట్రీ వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.ఐపీఎల్ 2026లో భాగంగా ఈరోజు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. హోం గ్రౌండ్ లో జరిగే ఈ మ్యాచ్ పైన సీఎస్కే భారీ అంచనాలతో ఉంది. జూఖ ఇప్పటివరకు 8 మ్యాచుల్లో గెలిచి పాయింట్ల పట్టిక ఏడో స్థానంలో ఉంది. ముంబై 8 మ్యాచుల్లో 2 గెలిచి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉంది. ఇవాళ ముంబై ఓడితే ప్లే ఆఫ్ రేసు నుంచి



ఎలిమినేట్ అయ్యే అవకాశాలున్నాయి. దీంతో.. చెన్నై కంటే ముంబాయికి ఈ మ్యాచ్ కీలకంగా మారుతోంది. ముంబాయిలో జరిగిన మ్యాచ్ లో హార్దిక్ టీం పైన చెన్నై విజయం సాధించింది. దీనికి ప్రతికారం తీర్చుకోవాలని ముంబాయి భావిస్తోంది. అయితే.. ఈ మ్యాచ్ లో అటు రోహిత్.. ఇటు ధోనీ ఆడటం పైన ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఇద్దరూ ఫిట్‌గా ఉన్నా.. తుది జట్టులో ఉండటం పైన ఇంకా స్పష్టత రావటం లేదు.రెండు జట్లకు కీలక మ్యాచ్‌ఈ ఇద్దరు ఆడటం పైన రెండు జట్ల పైన నుంచే ఒకటే సమాధానం వస్తోంది. ఇద్దరి ఎంపిక పైన టాస్ సమయంలోనే క్లారిటీ ఇస్తామని చెబుతున్నారు. ఈ సిరీస్ లో ఇప్పటి వరకు ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అటు రోహిత్ శర్మ తొలి రెండు మ్యాచుల్లో మాత్రమే ఆడారు. ఇప్పుడు ముంబాయి కి ఈ మ్యాచ్ సహా రానున్న ప్రతీ మ్యాచ్ గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా చెన్నై సైతం పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలంటే ప్రతీ మ్యాచ్ కీలకంగా మారుతోంది. రెండు జట్లు కష్ట సమయంలో ఈ ఇద్దరు సీనియర్లు లేకపోవటం సమస్యగా మారుతోంది. చెన్నై కెప్టెన్ రుతురాజ్ విఫలం అవుతున్నా... సంజూ ఫాంలోకి రావటం జట్టుకు కలిసొచ్చే అంశం. అటు ముంబాయి లో రికెల్టన్ లాస్ట్ మ్యాచ్ లో సెంచరీ చేసాడు. క్వింటన్ డికాక్ , శాంట్నర్ గాయాల బారిన పడ్డారు. దీంతో.. రోహిత్ ఈ మ్యాచ్ లో ఆడటం అవసరంగా కనిపిస్తోంది. దీంతో.. తుది జట్ల లో ధోనీ – రోహిత్ ఆడటం పైన మ్యాచ్ ప్రారంభం వేళ స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# బుడ్డోడిపై ప్రతాపమా కివీస్ పేసర్ కు బీసీసీఐ షాక్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ భాగంగా నిన్న రాజస్తాన్–ఢిల్లీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఓ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఐపీఎల్లో ప్రపంచ స్థాయి బౌలర్లను ఉతికారేస్తున్న రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అనూహ్యంగా ఢిల్లీ పేసర్ కైలే జేమీసన్ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. జేమీసన్ విసిరిన యార్కర్ వైభవ్ కాళ్లకు తగిలి వికెట్లను ఎగురగొట్టింది. దీంతో జేమీసన్ ఆవేశం ఆపుకోలేకపోయాడు. 2026 అసెంబ్లీ ఎన్నికలు – వన్ ఇండియాలో పూర్తి వివరాలుతాను అవుట్ చేసిన వైభవ్ సూర్యవంశీ వైపు చూస్తూ పిచ్చి కేకలు వేశాడు. ప్రపంచ స్థాయి బౌలర్లు అవుట్ చేయలేని ఈ బుడ్డోడిని తాను అవుట్ చేశానన్న ఆనందమో లేక, అప్పటికప్పుడు టాప్ వికెట్ తీశానన్న ఉత్సాహమూ తెలియదు కానీ జేమీసన్ ప్రవరించిన తీరు వివాదాస్పదమైంది. 14 ఏళ్ల బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ వైపు చూస్తూ అతన్ని భయపెట్టేలా జేమీసన్ ప్రవర్తించిన తీరు భారత అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. సోషల్ మీడియాలో జేమీసన్ పై యూజర్లు దుమ్మెత్తిపోస్తున్నారు.దీంతో బీసీసీఐ కూడా స్పందించింది. జేమీసన్ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం



చేసింది. వికెట్ తీసినంత మాత్రాన వైభవ్ పై అంతలా ప్రవర్తించాలా అంటూ జేమీసన్ కు చురకలు అంటించింది. అంతే కాదు ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఓ డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది. దీంతో జేమీసన్ కు షాక్ తప్పలేదు. మ్యాచ్‌లో మరో ఆటగాడిని కించపరిచే లేదా అతని నుండి దూకుడు ప్రతిచర్యను రెచ్చగొట్టే భాష, చర్యలు లేదా సంజ్ఞలను ఉపయోగించడానికి సంబంధించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5ను ఆ కివీ పేసర్ ఉల్లంఘించినట్లు తేలింది. దీంతో ఈ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు.ఐపీఎల్ బాడీ.. ఒక ప్రకటనలో .. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జరిగిన 43వ మ్యాచ్ సందర్భంగా, ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ కైల్ జేమీసన్, ఆటగాళ్లు, జట్టు అధికారుల కోసం ఉద్దేశించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని లెవెల్ 1ను ఉల్లంఘించినందుకు ఒక డీమెరిట్ పాయింట్‌ను పొంది, హెచ్చరికను అందుకున్నాడని తెలిపింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5ను జేమీసన్ ఉల్లంఘించినట్లు తేలిందని వెల్లడించింది. జేమీసన్ తన తప్పును అంగీకరించాడని, మ్యాచ్ రిఫరీ రాజీవ్ సేథ్ విధించిన శిక్షను అంగీకరించాడని కూడా తెలిపింది.

# షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు ఇండియన్ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాం: సల్మాన్ ఆఘా



గత ఏడాది ఆసియాకప్‌లో భారత, పాక్ కెప్టెన్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోని విషయం తెలిసిందే. ఆ వివాదంపై పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా మరికొన్ని విషయాలను వెల్లడించాడు. ఆఘా మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేసేందుకు ఇండియా నిరాకరించింది. కానీ ఆసియా కప్ ట్రోఫీని పరిచయం చేసేందుకు ఆటగాళ్ల ఫోటోషూట్ జరిగిందని, ఆ సమయంలో కెప్టెన్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకున్నట్లు సల్మాన్ ఆఘా తెలిపాడు. ఆఘా ఆ ఇంటర్వ్యూలో అనేక విషయాలు తెలిపాడు.ఇండోపాక్ మ్యాచ్ రోజున.. టాస్ వేయడానికి కొన్ని క్షణాల ముందు తనకు హ్యాండ్‌షేక్ గురించి తెలిసిందని ఆఘా అన్నాడు. మీడియా మేనేజర్ నయీమ్ భాయ్‌తో కలిసి టాస్‌కు వెళ్లానని, ఆ సమ యంలో మ్యాచ్ రిఫరీ తనను ఓ పక్కకు తీసుకెళ్లాడని, హ్యాండ్‌షేక్ ఉండదని చెప్పాడన్నాడు. హ్యాండ్‌షేక్ లేకున్నా పర్వాలేదని అభిప్రాయపడ్డానని, ఆ విషయంలో తానేమీ శ్రద్ధపె ట్టలేదని ఆఘా అన్నాడు. హ్యాండ్‌షేక్ ఉండ బోదన్న విషయాన్ని తనకు తొలుత మ్యాచ్ రిఫరీ చెప్పినట్లు ఆఘా పేర్కొ న్నాడు. అయితే టాస్ సమయంలో షేక్‌హ్యాండ్ ఇవ్వకున్నా.. మ్యాచ్ ముగిసిన తర్వాత షేక్‌హ్యాండ్ ఉంటు ందని భావించినట్లు ఆఘా చెప్పాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత జట్టు సభ్యులు అందరం కలిసి భారత క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లామని, కానీ డోరు మూసి ఉన్నట్లు గుర్తించామని ఆఘా తెలిపాడు. డ్రెస్సింగ్ రూమ్ వద్ద కూడా భారత ప్లేయర్లు హ్యాండ్‌షేక్ ఇవ్వలేదన్నాడు. ఆసియాకప్ ఫైనల్లో తలపడ్డా అప్పుడు కూడా షేక్‌హ్యాండ్ అన్నాడు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ లో న్యూ ఎంట్రీ..



ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపుతోంది. భారీ విజయాలతో దూసుకెళ్తోంది. వరుసగా అయిదు విజయాలను తన ఖాతలో వేసుకుంది. మొన్నటికి మొన్న ముంబై ఇండియన్స్ ను వాళ్ల సొంత గడ్డ వాంఖెడే స్టేడియంలో చితగ్గొట్టడం అదరహో అనిపించుకుంది. ఈ మ్యాచ్ లో ఓడిన దెబ్బకు ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరింది. ప్లేఆఫ్స్ పై దాదా పుగా ఆశలు వదులుకున్నట్ట యింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్ లు ఆడిన సన్ రైజర్స్ ఆరింట్లో నెగ్గింది. మూడింట పరాజయాన్ని చవి చూసింది. మొత్తం 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా అయిదు మ్యాచ్ లు ఆడాల్సి ఉందీ జట్టుకు ఇందులో ఇంకో మూడు గెలిస్తే నేరుగా ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది పాట్ కమ్మిన్స్ సేన్.ఈ పరిస్థితుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. గాయపడ్డ శివం మావి స్థానంలో 18 ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీష్ ఎంట్రీ అయ్యాడు. అతనితో కాంట్రాక్ట్ ను కుదుర్చుకుంది జట్టు మేనేజ్మెంట్. గత ఏడాది జరిగిన ఐపీఎల్ లో వేలంలో 75 లక్షల రూపాయల ధరకు శివం మావిని జట్టులోకి తీసుకుంది సన్ రైజర్స్. గజ్జల్లో గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికీ దూరం అయ్యాడు.దీంతో ఆర్ఎస్ అంబరీష్ తో అతని స్థానాన్ని భర్తీ చేసింది. కుడిచేతి మీడియం పేసర్, ఎడమచేతి బ్యాటర్ అయిన అంబరీష్ 2026 అండర్–19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఆ టోర్నమెంట్‌లో 11 వికెట్లతో అతను టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసుకున్నాడు.

# ప్రపంచకప్ స్క్వాడ్‌లో అనుష్క శర్మ.. హ్యాట్రిక్ పేసర్‌కు పిలుపు..!

వన్డే ప్రపంచకప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత మహిళల జట్టు మరో ఐసీసీ ట్రోఫీ లక్ష్యంగా కదులుతోంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12 నుంచి మొదలయ్యే పొట్టి ప్రపం చకప్ కోసం సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. టీమిండియాకు తొలి ప్రపంచకప్ అందించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. డబ్ల్యూపీఎల్‌లో అద్భుతంగా రాణించిన అనుష్క శర్మ హ్యాట్రిక్ పేసర్ నందిని శర్మ.. గాయంతో ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన యస్తికా భాటియాలకు స్క్వాడ్‌లో చోటు దక్కింది.

టీ20 ప్రపంచకప్ లక్ష్యంగా పెట్టుకున్న భారత జట్టు ఆతిథ్య ఇంగ్లండ్‌తో రెండు ఫార్మాట్ల సిరీస్ ఆడనుంది. దాంతో, పొట్టి సిరీస్‌తో పాటు ప్రపంచకప్ కోసం శనివారం సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియాతో సమావేశమైన సెలెక్షన్ కమిటీ చైర్మన్ అమితా శర్మ, కోచ్ అన్మోల్ మజుందార్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లు స్క్వాడ్ కసరత్తును పూర్తి చేశారు.వైష్ణవి,అమన్‌జోత్ ఔట్ వన్డే వరల్డ్ కప్ ఆడిన బృందంలోని 12 మందితో పా టు డబ్ల్యూపీఎల్ స్టార్లను తీసుకున్నారు. ఆల్‌రౌండర్లుగా శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, దీప్తి శర్మలు ఎంపికవ్వగా.. ఆశ్చర్యంగా అమన్‌జోత్ కౌర్, మిస్టరీ స్పిన్నర్ వైష్ణవీ శర్మలకు చోటు దక్కలేదు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారతి ఫుల్‌మాలి, మోకాలి



గాయంతో బాధ పడుతున్న కష్వీ గౌతమ్, మోకాలి గాయం నుంచి కోలుకున్న ఓపెనర్ ప్రతీకా రావల్‌ను పక్కన పెట్టేశారు. అయితే.. ఏకైక టెస్టు స్క్వాడ్‌లో సీనియర్లు హర్లీన్ డియోల్, స్నేహ్ రాణాతో పాటు ప్రతీకను ఎంపిక చేశారు.భారత స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), రాధా యాదవ్, జెమీమా రోడ్రిగ్స్, శ్రేయాంక పాటిల్, శ్రీ చరణి, అరుంధతి రెడ్డి, అనుష్క శర్మ, దీప్తి శర్మ, నందిని శర్మ, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్.

లార్డ్స్ టెస్టుకు భారత స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, ప్రతీకా రావల్, శ్రీ చరణి, యస్తికా భాటియా, నందిని శర్మ, హర్లీన్ డియోల్, రేణుకా సింగ్, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, స్నేహ్ రాణా.

# ఈ విజయం రోడ్డు ప్రమాద మృతులకు అంకితం.. ఆ ఇద్దరిని ఎప్పటికీ మర్చిపోం..



పంతొమ్మిదో సీజన్‌లో నాలుగో విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 75కే ఆలౌట్ అవమానం నుంచి తేరుకున్న ఢిల్లీ.. శుక్రవారం రాజస్థాన్ రాయల్స్‌పై అదిరే విక్టరీ కొట్టింది. అయితే.. ఈ విజయాన్ని తమ జట్టును ఎంతగానో అభిమానించే ఇద్దరు యువకులకు కెప్టెన్ అక్షర్ పటేల్ అంకితమిచ్చాడు. విషాదకరమైన విషయం ఏంటంటే వారిద్దరు ఇప్పుడు ప్రాణాలతో లేరు.రాజస్థాన్‌పై 6 వికెట్ల విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చింది. 226 పరుగుల ఛేదనతో నాలుగో విజయం సాధించిన ఢిల్లీ.. ఈ విజయాన్ని రోడ్డు ప్రమాద మృతులకు అంకితమిస్తున్నట్టు కెప్టెన్ అక్షర్ పటేల్ వెల్లడించాడు. జైపూర్‌లో మ్యాచ్ అనంతరం అక్షర్ మాట్లాడుతూ.. మా గత మ్యాచ్ అనంతరం మా జట్టు అభిమానులు ఇద్దరు చనిపోయారు. వారి మృతిపట్ల నేను సంతాపం తెలియ జేస్తున్నా. ఈ విజయాన్ని వారికి అంకితమిస్తున్నా. వారిద్దరు డీసీ కుటుంబంలో సభ్యులు. అందరికీ కృతజ్ఞతలు అని భావోద్వేగానికి లోనయ్యాడు.ఇంటికి వెళ్తుండగా యాక్సిడెంట్ అరుణ్ జైట్లీ స్టేడియంలో ఏప్రిల్ 27న ఆర్సీబీతో మ్యాచ్ అనంతరం యగ్యా భాటియా(20), అభవ్ భాటియా(14)లు బండిమీద ఇంటికి వెళ్తుండగా యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో యగ్యా, అభవ్‌లు మృతి చెందారు. హిట్ అండ్ రన్ కేసుగా పోలీసులు నమోదు చేశారు. వీరిద్దరి మృతి పట్ల ఢిల్లీ ఫ్రాంచైజీ ఎక్స్ పోస్ట్‌లో విచారం వ్యక్తం చేసింది.'ఢిల్లీ టోలి ఫ్యాన్ గ్రూప్‌లో సభ్యులైన అభవ్, యగ్యా భాటియాలు మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాం. వీరిద్దరు స్టాండ్స్‌లో ఢిల్లీకి మద్దతుగా నిలిచేవారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబం, ప్రియమైన వాళ్లకు మద్దతుగా ఉంటాం. అభవ్, యగ్యా ఆత్మకు శాంతి చేకూరాలి. మిమ్మల్ని ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటాం' అని పోస్ట్‌లో రాసుకొచ్చింది.ఏప్రిల్ 27న మ్యాచ్ అనంతరం యగ్యా, అభవ్‌లు బండి మీద ఇంటికి వెళ్తుండగా.. ఒక ట్రక్ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. రాత్రి 10:30 గంటలకు పీసీఆర్ కాల్ రావడంతో వీరిని సమీపంలోని రామ్ మనోహర్ లోహియా అస్పత్రికి తరలిం చారు. కానీ, అప్పటికే ఇద్దరు మరణించినట్టు వైద్యులు తెలిపారు. యగ్యా బీఎస్సీ విద్యార్థి కాగా, అభవ్ పదో తరగతి.

# ఆడియో లాంచ్ వివాదం ... త్రిష సెటైరికల్ కామెంట్స్ వైరల్ ,‘కరుప్పు’ టీమ్‌పై ఫ్యాన్స్ ఫైర్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కరుప్పు’ (తెలుగులో ‘వీరభద్రుడు’) విడుదలకు సిద్ధమవుతోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించింది. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా మే 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల నిర్వహించిన ఆడియో లాంచ్ ఈవెంట్‌కు సూర్యతో పాటు చిత్ర బృందం హాజరైంది. అయితే, హీరోయిన్ త్రిష గైర్హాజరు కావడం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. కొందరు నెటిజన్లు ఆమె ప్రమోషన్స్‌కి దూరంగా ఉంటుందని విమర్శలు గుప్పించారు.కానీ అసలు ట్విస్ట్ తరువాత బయటపడింది. ఆ ఈవెంట్‌కు త్రిషకు ఆహ్వానం అందలేదని సమాచారం. ఇదే విషయాన్ని ఆమె సోషల్ మీడియా ద్వారా పరోక్షంగా వెల్లడించింది. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ వీడియోలో త్రిష ‘ప్రీతి’ అనే లాయర్ పాత్రలో కనిపించనుంది. ఆమె లుక్‌పై ఓ నెటిజన్ ప్రశంసలు కురిపించగా, త్రిష “థ్యాంక్స్.. నేను మర్చిపోయాను. ఇప్పటికైనా గుర్తు చేసినందుకు సంతోషంగా ఉంది” అంటూ సెటైరికల్‌గా స్పందించింది. ఇదే సమయంలో సూర్య అభిమాని ఒకరు “ఆడియో లాంచ్‌కు రాని మీరు ఇలా కామెంట్స్ చేయడం సరైందా?” అని ప్రశ్నించగా, త్రిష “నా ఇన్విటేషన్



మెయిల్‌లో మిస్ అయి ఉండొచ్చు” అని సమాధానం ఇచ్చింది. ఈ కామెంట్‌తో తనను ఆ వేడుకకు ఆహ్వానించలేదనే విషయాన్ని ఆమె స్పష్టంగా తెలియజేసింది. ఈ వ్యవహారం త్రిష అభిమానుల్లో ఆగ్రహం రేపుతోంది. పోస్టర్లలో ఆమె పేరును ఉపయోగిస్తూ, ఈవెంట్‌కు ఆహ్వానం ఇవ్వకపోవడం సరైంది కాదని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. “ఒక స్టార్ హీరోయిన్‌ను ఇలా ట్రీట్ చేస్తారా?”, “ఈ విషయంపై సూర్య స్పందించాలి” అంటూ సోషల్ మీడియాలో డిమాండ్లు పెరుగుతున్నాయి. సినిమా విడుదలకు ముందే ‘కరుప్పు’ టీమ్ చుట్టూ ఈ వివాదం హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సమస్యపై మేకర్స్ ఎలా స్పందిస్తారో, సినిమా రిలీజ్‌పై దీనికి ఎలాంటి ప్రభావం ఉంటుందో చూడాల్సి ఉంది.

# హారర్ థ్రిల్లర్‌గా నవీన్ చంద్ర ‘పోలీస్ కంప్లైంట్’.. మే 22న గ్రాండ్ రిలీజ్




వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర వంటి ప్రతిభావంతులైన నటీనటుల కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రం ‘పోలీస్ కంప్లైంట్’ మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా హారర్ మరియు యాక్షన్ థ్రిల్లర్ అంశాల కలబోతగా రూపొందడం విశేషం. ఎం ఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాల కృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చింది. చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటుడు కృష్ణసాయి పుట్టినరోజును పురస్కరించుకుని, దివంగత సూపర్ స్టార్ కృష్ణపై చిత్రీకరించిన ఒక ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శ కుడు సంజీవ్ మేగోటి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. ‘చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ’ అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సాగుతూనే, ప్రేక్షకులకు వెన్నులో వణుకు పుట్టించే హారర్ ఎలిమెంట్స్ ఇందులో పుష్కలంగా ఉండబోతున్నాయి. గతంలో ‘ఆదిపర్వం’, ‘రాఘవరెడ్డి’, ‘అఘోర’ వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని సిద్ధమయ్యారు.

# డిజాస్టర్ కా బాప్ అన్నా నువ్..

టాలీవుడ్ లో కొత్త కొత్త ఐడియాలతో సినిమాలు తీసేవాళ్లు చాలా మందే ఉన్నారు. అందులో యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీస్‌తో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్. పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది లాంటి చిత్రాలు ఆయన తీసినవే. ఆ తర్వాత 2023 లో కీడాకోలా అనే సినిమాకు కూడా దర్శకత్వం వహించాడు. కానీ ఆ మూవీ ఆశించినంత విజయం సాధించలేదు. అయితే దర్శకత్వంతో పాటు నటుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తరుణ్ భాస్కర్. ఆయన డైరెక్షన్ కంటే నటుడిగానే ఇటీవల చాలా సినిమాల్లో కనిపిస్తు న్నాడు. తరుణ్ భాస్కర్ తొలిసారిగా 2018 లో



మహానటి చిత్రంలో సింగీతం శ్రీనివాసరావు పాత్రలో నటించాడు. అలా సమ్మోహనం, ఫలక్‌నామా దాస్, మీకు మాత్రమే చెప్తా, మిడిల్ క్లాస్ మెలోడీస్, సీతారామం, దాస్ కా దమ్కీ, సంతానప్రాప్తిరస్తు, ఓంశాంతి శాంతి శాంతి లాంటి చిత్రాల్లో నటించి ఆకట్టుకున్నాడు.

# సతీ లీలావతి’ ట్రైలర్ విడుదల చేసిన రామ్ చరణ్‌కి కృతజ్ఞతలు తెలిపిన మెగా కోడలు

మెగా కోడలు లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం సతీ లీలావతి మరి కొద్ది రోజులలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ పతాకంపై నాగమోహన్ నిర్మించిన ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. ఈ సినిమాను మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ లాంచ్ వేడుకలో చిత్రబృందం తమ అనుభవాలను పంచుకుంది.నటి లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ, ఈ సినిమా కోసం తాము ఎంతో కష్టపడి పని చేశామని, ఆ కష్టం తెరపై స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. చిత్రీకరణ సమయంలో తాను గర్భవతిగా ఉన్నప్పటికీ, మొత్తం బృందం తనకు పూర్తి సహకారం అందించిందని చెప్పారు. ట్రైలర్‌ను విడుదల చేసిన రామ్ చరణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రేక్షకులు సినిమాను ఆదరించాలని కోరారు. ఇక నటుడు దేవ్ మోహన్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకుల ముందుకు మళ్లీ రావడం ఆనందంగా ఉందని




అన్నారు. ఈ చిత్రంలో తన పాత్ర భిన్నంగా ఉంటుందని చెప్పి, దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు తెలిపారు.దర్శకుడు తాతినేని సత్య మాట్లాడుతూ, మంచి కథతో ఈ సినిమాను రూపొందించామని, ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వచ్చి చూడాలని కోరారు. నిర్మాత నాగమోహన్ కూడా ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. హాస్య నటులు తాగుబోతు రమేష్, సప్తగిరి మాట్లాడుతూ, ఈ సినిమా షూటింగ్ చాలా సరదాగా సాగిందని, ప్రేక్షకులు మంచి వినోదాన్ని ఆస్వాదిస్తారని చెప్పారు. మొత్తంగా, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిన ‘సతీ లీలావతి’పై మంచి అంచనాలు నెలకొన్నాయి. మే 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టాలీవుడ్‌లో టికెట్ ధరలపై రవిబాబు సంచలన వ్యాఖ్యలు.. ఫ్యాన్స్‌కు ఫ్రీ షోలు వేయాలంటూ డిమాండ్



తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక శైలి కలిగిన దర్శకుడు రవిబాబు మరోసారి వార్తల్లో నిలిచారు. తక్కువ బడ్జెట్‌తో టెక్నికల్‌గా మంచి సినిమాలు తెరకెక్కించడంలో పేరొందిన ఆయన, ‘అనసూయ’, ‘అవును’ వంటి థ్రిల్లర్ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా క్రైమ్ థ్రిల్లర్ ‘రేజర్’ మే 8న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో రవిబాబు, టాలీవుడ్‌లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన ప్రీమియర్ షోల టికెట్ ధరలపై ఘాటుగా స్పందించారు. ముఖ్యంగా స్టార్ హీరోల వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు.వేదికలపై అభిమానులపై ప్రేమను వ్యక్తం చేసే హీరోలు, సినిమా విడుదల రోజున అదే అభిమానులకి అధిక టికెట్ ధరలు విధించడం సరైనదా అని ప్రశ్నించారు. అభిమానులంటే నిజంగా ప్రేమ ఉంటే, వాళ్లకోసం ప్రత్యేకంగా ఫ్రీ షోలు వేయాలి. మొదటి రోజు సినిమాకు వచ్చే వారు నిజమైన ఫ్యాన్స్. అలాంటి వాళ్ల దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయడం సరైంది కాదు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. రవిబాబు చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. ఈ అంశంపై పరిశ్రమలో రెండు వాదనలు వినిపిస్తున్నాయి. ఒకవైపు నిర్మాతలు, భారీ బడ్జెట్ సినిమాలకు మొదటి రోజే పెట్టుబడులు తిరిగి రావాలంటే టికెట్ ధరలు పెంచడం తప్పదని చెబుతున్నారు. అభిమానులు కూడా తమ ఇష్టమైన హీరో సినిమాను ముందుగా చూడటానికి ఎక్కువ ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉంటే దాంట్లో తప్పేముందని వారు అంటున్నారు.

ఇంకోవైపు విమర్శకులు మాత్రం ఈ విధానం సామాన్య ప్రేక్షకుడికి భారమవుతుందని, అలాగే బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. అదనంగా, అధిక అంచనాలు ఏర్పడి సినిమా తేడా కొడితే నెగటివ్ టాక్ వేగంగా వ్యాపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మొత్తానికి ‘రేజర్’ విడుదలకు ముందు రవిబాబు చేసిన ఈ వ్యాఖ్యలు టాలీవుడ్‌లో టికెట్ ధరలపై ఉన్న వ్యాపార ధోరణిని మరోసారి వెలుగులోకి తెచ్చాయి. ఇక ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు ఆకటుకుంటుందో చూడాలి.

# కోలీవుడ్‌లో తీవ్రమవుతున్న ‘రెవెన్యూ షేరింగ్’ వివాదం.. నిర్మాతల టోకెన్ సమ్మెతో షూటింగ్స్ బంద్

తమిళ సినీ పరిశ్రమలో గత కొన్ని రోజులుగా ‘రెవెన్యూ షేరింగ్ విధానం’పై చర్చలు వేడెక్కుతున్నాయి. ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషికాలు భారీగా పెరగడం వల్ల నిర్మాతలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రెమ్యునరేషన్ వ్యవస్థలో మార్పులు కోరుతూ తమిళ నిర్మాతలు నిరసన బాట పట్టారు. తమిళ ఫిలిం యాక్టివ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ పిలుపు మేరకు మే 2న టోకెన్ సమ్మె నిర్వహించడంతో, శనివారం కోలీవుడ్‌లో అన్ని సినిమా షూటింగ్స్ నిలిచిపోయాయి. ముఖ్యంగా, ‘రెవెన్యూ షేరింగ్ విధానం’ అమలు చేయాలని నిర్మాతల మండలి డిమాండ్ చేస్తోంది. అయితే, ఈ అంశంపై నడిగర్ సంగం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది.నిర్మాతల అభిప్రాయం ప్రకారం, ఒక సినిమా విఫలమైతే మొత్తం నష్టాన్ని వారు ఒంటరిగా భరించాల్సి వస్తోంది. గత మూడేళ్లలో స్టార్ హీరోలు, టాప్ టెక్నీషియన్స్ పారితోషికాలు అమాంతం పెరగడం వల్ల



ప్రాజెక్ట్ ఖర్చులు భారీగా పెరి గాయి. దీంతో చిన్న, మధ్య తరహా నిర్మాతలు కొత్త సినిమాలు ప్రారంభించడానికి వెనుకంజ వేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ‘రెవె న్యూ షేరింగ్’ విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్మా తలు సూచిస్తున్నారు. ఈ విధానం ప్రకారం, నటీనటులు మరి యు సాంకేతిక నిపుణులు ముందుగా భారీ పారితోషికం తీసుకోవడం బదులుగా, సినిమా విడుదల తర్వాత వచ్చిన లాభాల్లో వాటా పొందాలి. ఇలా చేస్తే నష్టాలు తగ్గడమే కాకుండా, సినిమాల విజయశాతం కూడా పెరు గుతుందని నిర్మాతలు భావిస్తున్నారు.ఇదే విధానాన్ని బాలీవుడ్‌లో ఇప్పటికే పలువురు స్టార్ నటులు అనుసరిస్తున్నారని నిర్మాతలు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా ఆమిర్ ఖాన్, సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్, అక్షయ్ కుమార్, అజయ్ దేవ్‌గన్ వంటి ప్రముఖులు ఈ మోడల్‌ను పాటిస్తున్నారని తెలిపారు. అలాగే, ఇతర పరిశ్రమలలో సినిమా ఫ్లాప్ అయినప్పుడు నటీన టులు, సాంకేతిక నిపుణులు నిర్మాతలకు మద్దతుగా నిలుస్తారని, కానీ తమిళ పరిశ్రమలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని నిర్మాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది నటులు ఇతర భాషా సినిమాలకు ప్రాధాన్యత ఇవ్వడం కూడా స్థానిక నిర్మాతలపై ప్రభావం చూపుతోందని వారు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, పరిశ్రమలో ఆరోగ్యకరమైన చర్చలు జరగాలని, అందరికీ న్యాయం జరిగే విధంగా కొత్త విధానం అమలు కావాలని కోరుతూ ఈ టోకెన్ సమ్మె చేపట్టినట్లు నిర్మాతల మండలి వెల్లడించింది. ఇక ఈ వివాదం ఎలా పరిష్కారమవుతుందో, నటీనటుల సంఘం ఎలా స్పందిస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

# తిరుపతి ఘటనపై రష్మీ ఆగ్రహం.. ట్రోలింగ్‌పై గట్టి కౌంటర్ ఇచ్చిన జబర్ధస్త్ యాంకరమ్మ

బుల్లితెర, వెండితెరపై తనదైన గుర్తింపు తెచ్చుకున్న రష్మీ గౌతమ్ మరోసారి జంతువులపై తనకున్న ప్రేమను చాటుకున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తరచుగా స్పందించే రష్మీ, ముఖ్యంగా మూగజీవాల సంరక్షణ విషయంలో ఎప్పుడూ ముందుంటారు. తాజాగా తిరుపతిలో జరిగిన ఒక ఘటనపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి.ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో డీజిల్ కొరత సమస్యపై నిరసనల నేపథ్యంలో తిరుపతిలో ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎద్దుల బండిపై ఆటోను, దానిపై కొంతమంది వ్యక్తులను ఎక్కించి ఎద్దులతో లాగించిన ఘటన జరిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, రష్మీ గౌతమ్ తీవ్రంగా స్పందించారు.నిరసన పేరుతో మూగజీవాలపై



ఇంత భారం మోపడం క్రూరత్వమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఇలాంటి చర్యలు చేసే వారు తమ కర్మ ఫలితాన్ని అనుభవిస్తారు” అంటూ ఘాటుగా హెచ్చరించారు. అలాగే ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రష్మీ వ్యాఖ్యలపై కొంత మంది సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. గతంలో ఆమె నటించిన సినిమాలను ప్రస్తావిస్తూ వ్యక్తిగత విమర్శలు చేశారు. దీనికి ఆమె హుందాగా స్పందిస్తూ, “సెన్సార్ అనుమతి పొందిన సినిమాలపై విమర్శలు చేయడం కంటే, అసలు సమస్యపై దృష్టి పెట్టాలి” అని పేర్కొన్నారు.కొందరు నెటిజన్లు కోడి పందాలు, ఎడ్ల పందాల గురించి ప్రశ్నించగా, వాటికి కూడా ఆమె సమాధానం ఇచ్చారు. “ఇలాంటి కార్యక్రమాలకు రావాలని ఆహ్వానాలు వచ్చినా నేను ఎప్పుడూ వెళ్లలేదు. జంతువులకు హాని చేసే చర్యలకు నేను ఎప్పటికీ మద్దతు ఇవ్వను” అని స్పష్టం చేశారు.ప్రస్తుతం ప్రపంచం మారుతున్న తరుణంలో జంతువులకు హాని చేయని ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయని రష్మీ గుర్తుచేశారు. కేవలం విమర్శల కోసమే తనను చేసుకోవడం.

# చిరంజీవిని అవమానించిన స్టార్ డైరెక్టర్



మెగాస్టార్ చిరంజీవి ఈ స్థాయికి చేరుకోవడానికి పడిన కష్టాలు, ఎదుర్కొన్న ఛీత్కారాలు గుండెను బరువెక్కించేలా ఉంటాయి. వాటిని ఆయన ఎదుర్కొన్న తీరు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ప్రస్తుతం చిరంజీవి గారు అంటే ఒక బ్రాండ్. కానీ, కెరీర్ ఆరంభంలో ఆయన ఒక సామాన్య నటుడు. ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా, కేవలం ప్రతిభను నమ్ముకుని చెన్నై వీధుల్లో తిరిగిన ఒక యువకుడు. నాడు ఆయనకు ఎదురైన అవమానాలే నేడు మెగాస్టార్ గా మారడానికి పునాదులు వేశాయి.

నువ్వేమైనా స్టార్ హీరోవా?చిరంజీవిని హీరోగా నిలబెట్టిన చిత్రాల్లో ‘న్యాయం కావాలి’ ఒకటి. ఆ సినిమా షూటింగ్ సమయంలో సెట్‌లో దాదాపు 400 మంది జూనియర్ ఆర్టిస్టులు ఉన్నారు. తన షాట్ కోసం బయట వేచి చూస్తున్న చిరంజీవిని అసిస్టెంట్ డైరెక్టర్ పిలవగానే, ఆయన పరిగెత్తుకుంటూ వెళ్లి కోర్టు బోనులో నిలబడ్డారు. అప్పుడు ఆ చిత్ర నిర్మాత, అప్పటి స్టార్ డైరెక్టర్ క్రాంతి కుమార్ అందరి ముందు చిరంజీవిపై విరుచుకుపడ్డారు. నువ్వేమైనా స్టార్ హీరో అనుకుంటున్నావా? షాట్ ఉన్నా లేకున్నా ఇక్కడే పడి ఉండాలని తెలియదా? జగ్గయ్య, శారద వంటి సీనియర్లు ఇక్కడే ఉన్నారు కదా.. వాళ్ళను చూసి నేర్చుకో! అంటూ అరిచారు. ఆ మాటలకు చిరంజీవి కుంగిపోయారు. ఆ రోజు మధ్యాహ్నం భోజనం కూడా చేయలేదు. కానీ, సాయంత్రం ఆయన ఒక బలమైన నిర్ణయం తీసుకున్నారు. నన్ను స్టార్ హీరోవా అని కదా అడిగారు.. యస్, నేను స్టార్ హీరో అయ్యి చూపిస్తాను అని మనసులో గట్టిగా ఫిక్స్ అయ్యారు. ఆ అవమానాన్ని ప్రతీకారంగా కాకుండా, పట్టుదలగా మార్చుకొని మెగాస్టార్ అయ్యారు.క్రియేటివ్ సలహా ఇచ్చినందుకు దక్కిన ఛీత్కారం

మరో సందర్భంలో కోదండరామిరెడ్డి దర్శకత్వంలో, క్రాంతి కుమార్ నిర్మాతగా ‘శివుడు శివుడు శివుడు’ షూటింగ్ జరుగుతోంది. ఒక సన్నివేశం గురించి చిరంజీవి ఒక చిన్న సలహా ఇస్తే, దర్శకుడికి అది నచ్చింది. కానీ నిర్మాత మాత్రం అక్కడికి వచ్చి.. డైరెక్టర్ నువ్వా లేక ఆయనా? హీరో చెబితే వినేస్తావా? అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ అవమానం ఎంతలా పని చేసిందంటే, ఆ తర్వాత దర్శకుడు కోదండరామిరెడ్డి ఆ బ్యానర్ నుంచి తప్పుకున్నారు. కానీ చిరంజీవి మాత్రం తన పని తాను చేసుకుంటూ, నిర్మాతలతోనూ, దర్శకులతోనూ మంచి సంబంధాలు కొనసాగిస్తూ ప్రొఫెషనలిజం చాటుకున్నారు.థియేటర్ లోసీటు నుంచి లేపేసిన వైనంఅవకాశాల కోసం చెన్నైలో అద్దె గదిలో ఉంటున్న రోజుల్లో.. ఒక సినిమా ప్రివ్యూకి వెళ్లిన చిరంజీవికి ఘోర అవమానం ఎదురైంది. తన స్నేహితులతో కలిసి సినిమా చూస్తుండగా, మధ్యలోనే వారిని లేపేసి.. ఈ సీట్లు మీ కోసం కాదు, వీఐపీల కోసం అని అక్కడి నుంచి పంపించేశారు. ఆ రోజు తన సొంత తమ్ముడు తన ఆవేదన వ్యక్తం చేస్తూ.

# హారర్ థ్రిల్లర్‌గా నవీన్ చంద్ర ‘పోలీస్ కంప్లైంట్’.. మే 22న గ్రాండ్ రిలీజ్



వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర వంటి ప్రతిభావంతులైన నటీనటుల కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రం ‘పోలీస్ కంపెంట్’ మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా హారర్ మరియు యాక్షన్ థ్రిల్లర్ అంశాల కలబోతగా రూపొందడం విశేషం. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాల కృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చింది. చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటుడు కృష్ణసాయి పుట్టినరోజును పురస్కరించుకుని, దివంగత సూపర్ స్టార్ కృష్ణపై చిత్రీకరించిన ఒక ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు సంజీవ్ మేగోటి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. ‘చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ’ అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com